నవతెలంగాణ 1
మెదక్
ఆదివారం | 12 మే 2024 | www.navatelangana.com

విద్యుత్తు షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఇంట్లోకి కరెంటు రావడం లేదని.. మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని తుమ్మల గాలమ్మ ఇంట్లో విద్యుత్ లేకపోవడంతో.. మెకానిక్‌గా పనిచేస్తున్న యేసయ్య రాజును తీసుకువచ్చి మరమ్మతు చేయించింది. ఈ క్రమంలో విద్యుత్ స్తంభం ఎక్కి ఇంట్లోకి కరెంటు కోసం రాజు మరమ్మతులు చేస్తుండగా.. విద్యుత్ స్తంభానికి త్రీఫేస్ కరెంటు ఉండడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని సోదరుడు శ్రీకాంత్ కూడా గతేడాది విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందలేదు. ప్రస్తుతం రాజు కూడా కరెంటు షాక్‌తోనే మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటా



నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. వారి యోగక్షేమాలను చూసుకుంటానని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ప్రముఖ వ్యాపారవేత్త నీలా రాజేశ్వర్ గుప్త మనవడి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కీజర్ యాఫే, షేక్ ఫరీద్ మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, ప్రభు పటేల్, యువ నాయకులు మిథున్ రాజ్, దీపక్, అల్లాడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కీలక ఘట్టం..

డబ్బు, మద్యం పంపిణీ



- బూత్ కమిటీలు యాక్టివ్ రోల్
- ఇంటింటా తాయిలాల చేరవేత
- పంపకాలపైనే అభ్యర్థుల ఆశలు
- బయటి ఓటర్లను రప్పించే ఏర్పాట్లు
- ఓటు కోసం ఊరు బయలుదేరిన ఓటర్ల
- చివరి రోజు జోరుగా సాగిన ప్రచారం
- పటాన్‌చెరులో సీఎం రేవంత్‌రెడ్డి చివరి సభ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'చివరి 48 గంటలే కీలక ఘట్టం. ఇన్ని రోజులు కష్టపడింది ఒక ఎత్తు... ఈ రెండు రోజులు కష్టపడడం మరో ఎత్తు. ఏ అవకాశాన్నీ వదులుకోవద్దు. డబ్బులు, మద్యం ఓటర్లకు చేరాలి. బూత్ కమిటీల పనే కీలకం. బయటి ఓటర్లను రప్పించండి' ఇదీ..! పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అనుసరిస్తున్న వ్యూహం. డీజేలు, మైక్‌లు మూగబోయాయి. ఇక అంతా సైలెన్స్ వారే అన్నట్లుగా అడుగలేస్తున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్‌ల వారిగా ఓటర్ల జాబితాల్ని బట్టి తాయిలాల పంపకానికి ఏర్పాట్లు చేసుకున్నారు. తాయిలాల పంపిణీ ప్రక్రియంతా పార్టీలోని ఓ విభాగం పరిధిలో సాగిపోయేలా ప్లాన్ చేశారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోటా పోటీన పావులు కదుపుతున్నాయి. ఓటర్లకు డబ్బులు, మద్యం పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారం కోసం కోట్లు వెచ్చించిన మూడు పార్టీలు ఇక ఓటర్ల కోసం నోట్ల కట్టల్ని వెదజల్లే పనిలో పడ్డారు. ఈసీ ఎంత నిఘా పెట్టినా నోట్ల కట్టలు, మద్యం కాటన్లు విచ్చల విడిగా చెక్‌పోస్టుల్ని దాటి బూత్ కమిటీలకు చేరాయి.

డబ్బు, మద్యం పంపిణీపైనే కేంద్రీకరణ

మెదక్, జహీరాబాద్ రెండు పార్లమెంట్ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మూడు పార్టీలు సైతం డబ్బు, మద్యం పంపిణీపైనే కేంద్రీకరించాయి. ఇప్పటి వరకు ప్రచార ఆర్భాటం కోసం కోట్ల రూపాయల్ని ఖర్చు చేశారు. ఇక ఓటర్లకు నోటు ఎరగా వేసేందుకు కోట్లు వెచ్చిస్తున్నారు. ఓటుకు వెయ్యి రూపాయలపైనే ఇస్తున్నట్లు తెలుస్తోంది. మెదక్, జహీరాబాద్ రెండు నియోజకవర్గాల్లోనూ బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడి డబ్బుల పంపిణీకి దిగుతున్నాయి. జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి ఇప్పటికే బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల్ని తన వైపు తిప్పుకునేందుకు పెద్ద ఎత్తున డబ్బులు ముట్టజెప్పినట్లు ప్రచారం సాగింది. ఇక ఓటర్లకు సైతం డబ్బులు పంచేందుకు గ్రామాలకు పంపినట్లు చెబుతున్నారు. పార్టీ పరంగానే ఎన్నికల ఖర్చు కోసం రూ.30 కోట్ల వరకు ఎన్నికల ఫండ్ వచ్చినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రి నుంచి ఓటర్లకు డబ్బులు పంచేందుకు గాను మరో రూ.30 కోట్ల వరకు డబ్బులు బీజేపీ అధిష్టానం నుంచి కింది నాయకత్వానికి చేరినట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ సైతం డబ్బుల పంపిణీలో వెనకడుగేయట్లేదు. ఆ పార్టీ అభ్యర్థి సైతం ఈ సారి తెగబడి డబ్బులు పంచేందుకు పూనుకుంటున్నారంటున్నారు. బీజేపీ అభ్యర్థిని ఢీకొనేలా తగ్గేదిలేదంటూ షెట్కర్ కుటుంబం అన్ని అస్త్రాన్ని సంధిస్తున్నట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కూడా పార్టీ శ్రేణుల్ని రంగంలోకి దింపారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తాయిలాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. మెదక్ ఎన్నిక మరింత ఖరీదైంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం కోసం కోట్లు ఖర్చు చేశారు. సంగారెడ్డి, సిద్దిపేటలో కేసీఆర్ సభలకు భారీ జన సమీకరణ చేశారు. ఇక చివరి రెండు రోజుల్లో ఓటర్లకు నేరుగా డబ్బులు అందేలా ఏర్పాట్లు చేశారంటున్నారు. బూత్ కమిటీల ద్వారా ఓటర్లకు డబ్బులు ముట్టజెప్పేందుకు పోల్‌మేనేజ్‌మెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి కూడా బూత్ కమిటీలకు పెద్ద ఎత్తున డబ్బులు పంపినట్లు చెబుతున్నారు. బీజేపీ పంపిన డబ్బులతో పాటు అభ్యర్థి సైతం పెద్ద ఎత్తున డబ్బుల పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎట్లాగైనా గెల్వాలనే ఉద్దేశంతో డబ్బు, మద్యం పంపిణీకి పూనుకుంటున్నట్లు చెబుతున్నారు. శని, ఆదివారాలు కీలకంగా మారినందున మూడు పార్టీలు సైతం డబ్బులు, మద్యం పంపిణీకి తెగబడ్డారు. ఆయా మండలాల వారిగా బూత్ కమిటీలను యాక్టీవ్ చేశారు. ఆ కమిటీల ఆధ్వర్యంలోనే స్థానికంగా వార్డు వారిగా డబ్బు, మద్యం పంపిణీ చేసే అవకాశముంది. రాత్రిపూట, తెల్లవారు జామున ఇంటింటికీ తిరిగి తాయిలాలు అందజేయాలని చూస్తున్నారు.

బయటి ఓటర్లపై ప్రత్యేక దృష్టి..

మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు ఇతర ప్రాంతాల్లో ఉపాధి కోసం వెళ్లి అక్కడే ఉంటున్నారు. వారందరికీ సొంత గ్రామాల్లో ఓట్లున్నాయి. మే 13 సోమవారం పోలింగ్ ఉన్నందున ఒక రోజు ముందు నుంచే ఊర్లకు వెళ్లేందుకు బయలుదేరారు. హైదరాబాద్, ముంబయి, బెంగుళూరులో ఉంటున్న వాళ్లంతా సొంతూర్లకు వస్తున్నారు. ఇతర జిల్లాల్లో ఉన్న వాళ్లే కాకుండా జిల్లా పరిధిలోని ఇతర పట్టణాల్లో ఉంటున్న వాళ్లు సైతం ఓట్లేసేందుకు ఊర్లకు వెళ్తున్నారు. బయట ఉన్న ఓటర్లను గుర్తించి ఆయా పార్టీల నాయకులు వాళ్లను ఓటేసేందుకు రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. రవాణా ఖర్చులతో పాటు ఓటుకు ఇంత ఇస్తామని ముందే ఫోన్ల ద్వారా మాట్లాడి ఖరారు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లను బట్టి కొందర్ని పార్టీ బాధ్యుల్ని ఇంచార్జీగా పెట్టారు. వాళ్లకు డబ్బు, మద్యం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.

చివరి రోజు జోరుగా సాగిన ప్రచారం

ఎన్నికల ప్రచారం చివరి రోజు సైతం జోరుగా సాగింది. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం పటాన్‌చెరులో శనివారం నిర్వహించిన కార్నర్ సభకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. భారీ ఎత్తున జనం సీఎం సభకు తరలివచ్చారు. నీలం మధు సొంత గడ్డ పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించే దిశగా ఆయన ప్రచారాన్ని చివరి రోజు పీక్ స్టేజికి తీసుకెళ్లారు. ఇండియా కూటమికి మద్దతిస్తున్న సీపీఎం సైతం సంగారెడ్డిలో బైక్ ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించింది. బీఆర్ఎస్ అభ్యర్థి తరపున మాజీ మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో ప్రచారం చేశారు.

వేతనంతో కూడిన సెలవు నిబంధన భేఖాతర్..



నవతెలంగాణ-సదాశివపేట

పోలింగ్ డే రోజున సెలవుతో కూడిన వేతనాన్ని ప్రభుత్వం ఇచ్చినప్పటికీ.. మండల పరిధిలో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమ మేనేజ్మెంట్ ఈ నిబంధనను బేకాతరు చేస్తున్నదని తెలంగాణ ఎంఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ.. పాండిచ్చేరి, తమిళనాడులో గల ఎంఆర్ఎఫ్ ప్లాంట్లలో అక్కడ జీఎం వేతనంతో కూడిన సెలవు ప్రకటించినప్పటికీ.. ఇక్కడి జీఎం మాత్రం సెలవు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కార్మికులపై జీఎం వివక్షత చూపుతున్నారన్నారు. మెదక్ ఎంఆర్ఎఫ్ కార్మికుల మీద ఏ మాత్రం ప్రేమ, గౌరవమున్న వెంటనే ఒకరోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.


కట్టేసి ఉన్న బర్రె దూడను చంపి తిన్న పులి



నవతెలంగాణ-కల్హేర్

నాగ్‌దార్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో కట్టేసి ఉన్న పాడిగేదపై చిరుతపులి దాడి చేసి చంపి తిన్నది. సంజురావుపేట గ్రామానికి చెందిన బాధిత రైతు పాడి గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారీ లాగానే శుక్రవారం నాగ్‌దార్ శివారులోని తన వ్యవసాయ భూమిలో పాడి పశువులను కట్టేసి ఇంటికి వచ్చారు. శనివారం ఉదయం వ్యవసాయ క్షేత్రాని కి వెళ్లిన గోపాల్ రెడ్డికి బర్రెదూడ కనిపించలేదు. దాంతో చుట్టుపక్కల గాలిం చగా.. చంపబడి ఉన్న బర్రె దూడ కళేబరం కనిపించింది. అయితే శుక్రవారం రాత్రి చిరుత పులి కట్టేసి ఉన్న ఆడి పశువులపై దాడి చేసి చంపి తిన్నట్లు భావిం చి.. అటవీశాఖ, పశువైద్య శాఖ అధికారులకు సమాచారం అందజేశాడు. ఘటనా స్థలాన్ని వారి పరిశీలించి.. బర్రె దూడను పులి చంపితిన్నట్టుగా నిర్ధారించి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వానికి ఉన్నత అధికారులకు ఈ నివేదిక అందజేస్తామన్నారు.

పిడుగుపాటుతో ఐదు గొర్రెలు, రెండు మేకల మృత్యువాత



నవతెలంగాణ-కల్హేర్

మహదేవ్‌పల్లి గ్రామ శివారులో పిడుగుపాటుకు గురై ఐదు గొర్రెలు, రెండు మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. గొర్రెల కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం.. నాగలిగిద్ద మండలంలోని ఊట్పల్లి గ్రామానికి చెందిన సుల్తాన్పూర్ మారుతి, తిమ్మాపూర్ ఏక్ నాథ్, ఒగ్గె తుకారం అనే ముగ్గురు గొర్రెల కాపరులు కలిసి గత నెల రోజుల క్రితం గొర్రెలు మేపడానికి నిజాంసాగర్ డ్యాం వద్దకు వచ్చారు. రోజువారి లాగానే గొర్రెలను మేపుతూ రెండ్రోజుల క్రితం కల్హేర్ మండలంలోని మహదేవ్ పల్లి గ్రామ శివారులో రాత్రుల్లు మందలను పడుకోబెడుతున్నారు. అయితే శుక్రవారం రాత్రి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పిడుగుపాటుకు గురై ఐదు గొర్రెలు, రెండు మేకలు మృత్యువాత పడగా.. గొర్రెల కాపరులు ప్రాణాలతో బయటపడ్డారు. ఇంకొన్ని గొర్రెలు అస్వస్థకు గురి కావడంతో శనివారం ఉదయం కల్హేర్ పశు వైద్యాధికారి ప్రథమ చికిత్స అందించారు. కాగా తమకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నీలం మధు అత్యధిక మెజార్టీతో గెలుస్తుండు : చక్రధర్‌గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కోసం ఇంటింటా ప్రచారం చేస్తుంటే, ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ అన్నారు. డబుల్ బెడ్ రూమ్, నంగునూరు, చిన్నకోడూరు మండలాలలోని వివిధ గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఐదు గ్యారంటీలు ప్రతి కుటుంబానికి అందాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో వారి కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అందితే. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగ కుటుంబాలకు కూడా పథకాలు అందాయని అన్నారు. ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ జరగడంతో రైతులుకు మేలు జరుగుతుందన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వాన్ని గుర్తించి మరింత ఉత్సాహాన్ని ఇవ్వడానికి ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థి మధును గెలిపించాలని కోరారు.

మెదక్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం



నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం అని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడుతూ వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్‌కు అమ్ముకోవడానికా.? అని హరీశ్‌రావును ప్రశ్నించారు. సారు లేదు. కారులేదు. ఢిల్లీలో సర్కార్ రాదు. వెంకట్రామిరెడ్డి ఎటు పోతడో తెల్వదు అని ఎద్దేవా చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన మాజీ సీఎం కేసీఆర్ ఎంపీ ఎన్నికల్లో 17 సీట్లలో అభ్యర్థులను ఏలా గెలిపిస్తాడన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకుల మోహన్ రెడ్డి, బాసంగారి వెంకన్న, కోడూరి నరేష్, ఉపేందర్ రావు, గోనె మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణోద్యమంలో బోయినిపల్లి పోరాటం.



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో బోయినిపల్లి వినోద్ కుమార్ పోరాటం ప్రత్యేకమైందని ఆయను ఎంపీగా గెలిపించాలంటూ జెడ్పీటీసీ కనగండ్ల కవిత విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో బోయినిపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా జెడ్పీటీసీ కనగండ్ల కవిత స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గ్రామా ధ్యక్షుడు ఏనుగుల ఐలయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దీటి రాజు, రామారావు, అమరగొండ రాజు, ఘనపురం తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎస్పీని గెలిపించాలంటూ ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి

బడుగు బలహీన వర్గాల అభివద్ధి బీఎస్పీతోనే సాధ్యమవుతుందని, కరీంన గర్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి మార పెల్లి మొగులయ్యకు ఓటేసి అధిక మెజా ర్టీతో గెలిపించాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి నిషాని సురేశ్ ప్రజలను కోరారు. శనివారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద నిషాని సురేశ్ కార్యకర్తలతో కలిసి ఓట్లు అభ్యర్థించారు. జేరిపోతుల శ్రీకాంత్, చరణ్, మహేష్, రాజేష్, సురేష్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమగ్రాభివృద్ధి..



నవతెలంగాణ-బెజ్జంకి

బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పరిపాలన సాగించాయని, కాంగ్రెస్ తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల నాయకుడు జెల్లా ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలింపించాలని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మేనిఫెస్టో కరపత్రాలు, ఈవీఎం నమునాతో ఇంటింటా ప్రచారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వెంకట్రామిరెడ్డి గెలుపు.. మెదక్ అభివృద్ధికి మలుపు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను గత దశాబ్ది కాలంలో అభివృద్ధిలో దేశానికి ప్రతీకగా నిలిపామన్నారు. దొంగ హామీలతో కాంగ్రెస్.. మతతత్వ నినాదంతో బీజేపీలు ప్రజలను మోసగిస్తున్నాయని విమర్శించారు. మత సమరస్యాన్ని పెంపొందిస్తూ.. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయించాలంటే.. కేంద్రం నుండి నిధులు తీసుకొని రావాలంటే.. బీఆర్ఎస్ విజయం అత్యంత ఆవశ్యకమన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి వెంకట్రాంరెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ-పుల్కల్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు అన్నారు. పుల్కల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పదేండ్లుగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం.. ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డీ విరిచారన్నారు. ఎన్నికలు జరగకముందే ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీని గద్దె దింపడం ఖాయమన్నారు. అంతేకాకుండా బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మతకలహాలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. కాబట్టి ప్రతీ ఓటరు ఆలోచించి.. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, మండల కార్యదర్శి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, గడ్డం పోచయ్య, దండు అడివయ్య, కనిగేరి దత్తు, ఎండి రజాక్ అలీ, ఎండి సాజిద్, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వీరభద్రనగర్‌కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేవంత్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్‌లో ఉన్న పార్టీలను గెలిపించాలని కోరారు. భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఉండడంతో.. అక్కడ మినహాయించి పార్లమెంట్ మినహాయించి మిగతా చోట్ల ఇండియా బ్లాక్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీని సీపీఐ(ఎం) బలపర్చినట్టు చెప్పారు. దేశంలో గత పదేం డ్లుగా ప్రభుత్వంలో ఉన్న బీజేపీ.. పేద, మధ్యతరగతి కార్మిక వర్గం రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. పేదల అభివృద్ధి కంటే కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే పని చేస్తున్నారన్నారు. ఆదానీ, అంబానీల ఆస్తులే పెరుగుతున్నా యన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్న మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి.అశోక్, కృష్ణ, బాలరాజ్, రమేష్, హనుమంతు, రమేష్‌గౌడ్, రవీంద్రనాథ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సింహం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి





నవతెలంగాణ-కల్హేర్, నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ ఏఐఎఫ్‌బి అభ్యర్థిగా బరిలో దిగన తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గుర్రపు మచ్చేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కల్హేర్ మండలంలోని రాపర్తి మీర్ఖాన్‌పేట, నిజాంపేట మండలంలోని బాచుపల్లి అలాగే నారాయణఖేడ్ మండలంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్ కుమార్ స్థానికేతరుడని.. ఆయనకు పల్లెటూరు ప్రజల కష్టాలు తెలియవన్నారు. అలాగే బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కూడా ఏనాడూ ప్రజా అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేసి చూయిస్తానన్నారు. సింహం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిరెడ్డి, చెన్నారెడ్డి, బస్వరాజ్, తుకారం, తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజలపై పెను భారాలు మోపుతూ రాలను మోపుతూ మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బీజేపీని ఓడించి.. సీపీఐ(ఎం) బలపర్చిన మెదక్, జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థులు నీలం మధు, సురేష్ షెట్కర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నీలం మధు, సురేష్ షెట్కర్లను గెలిపించాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. గత పదేండ్లుగా దేశంలో బీజేపీ నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రయివేటు పరం చేస్తున్నదని మండిపడ్డారు. కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కులను రద్దు చేస్తూ కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. పేదలపై భారాలు వేస్తూ పెట్టుబడిదారులకు మేలు చేసే చర్యలకు పాల్పడుతున్న బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మతోన్మాద బీజేపీని ఓడించి మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇండియా కూట మిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, మానిక్, సాయిలు, నర్సింహులు, యాద గిరి, అశోక్, కృష్ణ, రేవంత్‌కుమార్, రాజయ్య, రమేష్, శివకు మార్, శ్రీధర్, ప్రవీణ్‌కుమార్, బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ షేట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తును, దశా దిశా మార్చే ఎన్నికలన్నారు. గత 10 ఏండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దేశ సంపదను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు అమ్మేసిందని ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తున్నదన్నారు. మతోన్మాదం, కులతత్వంతో ప్రజల మధ్యన చిచ్చు పెట్టి దేశ సమగ్రతను దెబ్బతీస్తున్నదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించా లన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అరుణ్, ప్రవీణ్, చంద్రశేఖర్, ప్రజా సంఘాల నాయకులు కాన్సిరాం, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి బీజేపీని ఓడించాలి..



నవతెలంగాణ-కొండాపూర్

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ.. ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మతతత్వ అవినీతి బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుని గెలిపించాలని తేర్పోల్ ఆమ్లెట్ విలేజ్ ఎదురుగూడెంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అమ్మేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. విద్యా వైద్యంలో కార్పొరేట్ విధానాన్ని అవలంబిస్తూ.. బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గతంలో యూపీఏ-1 వామపక్షాల సహకారంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం,గిరిజన హక్కుల చట్టం ప్రజలకు ఉపయోగపడే ఎన్నో చట్టాలను తీసుకొచ్చిందని.. కాబట్టి ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ వామపక్షాల ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుమంత్‌రెడ్డి, నరసింహారెడ్డి,రామానుజన్ రెడ్డి, నరసింహారెడ్డి, మల్లేశం, ఆనందం, అఖిల్ పవన్, మాణిక్య రావు, సీపీఐ(ఎం) నాయకులు వెంకటేశం, రఘుపతి, దర్శన్,రత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రేపు(సోమవారం) జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు రాహుల్ కోరారు. వన్ వోట్ వన్ వ్యాల్యూ అనే ప్లకార్డ్సతో ఓటు విలువ తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఓటు శాతం పెరుగుతుంది కానీ పట్టణ ప్రాంతాల్లో ఓటు శాతం తగ్గిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవలని కోరారు. ముఖ్యంగా యువత ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రఘు, ప్రేమ్,జయరామ్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం | 12 మే 2024 | www.navatelangana.com

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని గొర్రెకల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు మంత్రి దామోదర సమక్షంలో కాంగ్రెస్‌లో శనివారం చేరారు. స్టీఫెన్, సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన ఈడి శంకర్, ఏర్పుల సంజీవులు, మంగల్ చంద్రయ్య, మంగలి రాములు, మంగలి రాజు, పలువురు కార్యకర్తలకు మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వీరిశెట్టి సిద్ధన్న తదితరులు ఉన్నారు.

సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కంగ్టి

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌రెడ్డి అన్నారు. మండలంలోని దెగుల్వాడి గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టబడ్డాయన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను గెలిపిస్తే.. ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. చేతి గుర్తుకు ఓటేసి సురేష్ షెట్కర్‌న భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుపేందర్ రెడ్డి, రమేష్, జగజీవన్, రాజు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లోనిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-సంగారెడ్డి



లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల విధుల్లో నియామకం కాబడిన ఉద్యోగులందరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కేటాయించబడిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఉదయం 9.గంటల వరకు రిపోర్ట్ చేయాలన్నారు. రిజర్వ్ పోలింగ్ సిబ్బంది కూడా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో అందుబాటులో ఉండాలని, ఈ విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఎన్నికల సిబ్బందికి ఒకే రెమ్యునరేషన్ ఇవ్వాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన రెమ్యూనిరేషన్ ఇవ్వాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికల సిబ్బంది వారి స్వస్థలకు చేరుటకు బస్సు సౌకర్యం కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ పక్షాన నారాయణఖేడ్ ఆర్డీఓకి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి బి.ఏసప్ప, నారాయణఖేడ్ మండల అధ్యక్షులు కె. హరి సింగ్,మండల కార్యదర్శి మూడ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



16వ వార్డులో కౌన్సిలర్ చంద్రారెడ్డి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డులో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం ప్రచార పర్వాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. నీలం మధు గెలుపుతో, కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమన్నారు. సకలజనుల సంక్షేమం, ప్రజా పాలన ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఓటర్లు బాగా ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మోహిని, మాజీ ఎంపీటీసీ రాజు, సందేశ్, దిగంబర్, నవీన్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



సీరియల్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మార్డి గ్రామంలో సీరియల్ ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు, హమాలీలు శనివారం ధర్నా చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. యాసంగి వరి ధాన్యం కోతలు పూర్తి కావడంతో రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. అయితే మార్డి గ్రామంలో క్రమ పద్ధతిలో కాకుండా, అలాగే టోకెన్ జారీ చేసిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయట్లేదని రైతులు, హామాలీలు ధర్నాకు దిగారు. కేవలం పెద్ద రైతుల ధాన్యాన్ని ముందుగా కొనుగోలు చేస్తుండడంతో చిన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారి ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి ధాన్యం రాశిగా ఉండడం.. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో వర్షానికి ఎప్పుడు తడుస్తాయోనని ఆందోళనగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి న్యాయంగా టోకెన్ జారీ చేసిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,హామీలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని మునిగేపల్లి గేటు వద్ద గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా. ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కల్హేర్ ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండలంలోని మునిగేపల్లి కూడలి వద్ద(65) ఏండ్ల వయస్సున్న ఓ వృద్ధుడు అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నట్టు స్థానికులు గమనించారు. వెంటనే అంబులెన్స్ ద్వారా ఆయన్ను నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేశారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న ఆ వృద్ధుడు పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే.. 8712656761ను సంప్రదించాలన్నారు.

జోరుగా పార్టీల ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-మునిపల్లి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో శనివారం మునిపల్లి మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టాయి. తమ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ.. సురేష షెట్కర్‌ను గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు, గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని చేపట్టాయి.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు కట్టుదిట్టం..

- 2400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- పోలింగ్ ముగియడానికి ముందు 48 గంటలు ఎన్నికల ప్రక్రియలో చాలా కీలకం
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని భద్రత ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ వివరించారు. జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు సంబంధించి 2400 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా మొత్తం 144 సెక్షన్ జారీ చేయటం జరిగిందని, ఎక్కడ కూడా ప్రజలు అక్రమ సమావేశాలు, గుంపులుగా ఉండటానికి వీలులేద న్నారు. ఎట్టి పరిస్థితులలో సమావేశాలు నిర్వహించొద్దన్నారు. ఎస్‌హెచ్‌ఓలు తమ ఏరియాలో గల క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఎన్నికల ప్రచారానికి వచ్చిన వారు కూడా స్థానికంగా ఉండటానికి వీల్లేదని, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, హోటళ్ళలో ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం, ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియో గించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టి, ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరిగిన వెంటనే 1950, లేదా సి-విసీల్ నందు నందు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఎలక్షన్ కోడ్ అమలు నుంచి ఇప్పటివరకు రూ: 1,84,67,636 నగదు పట్టుబడినట్టు చెప్పారు. లిక్కర్ 5101.266 లీటర్లు దీని విలువ సుమారుగా రూ.33,63,589.5స్వాధీనపర్చుకున్నట్టు తెలిపారు. ఇప్పటి వర కు 845 కేసులు, 1156 మంది వ్యక్తులను బైండోవర్ చేసిన ట్టు తెలిపారు. రెండు గంజాయి కేసులు, సొత్తు, 2.15 కిలో లు.. విలువ రూ.53,750 పట్టుబడిందన్నారు. ఎన్‌బీ డబ్ల్యు లు ఎగ్జిక్యూట్ 34, ఎన్నికలను ప్రభావితం చేసే ఇతరాలు రూ.12,45,676 స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎన్నికలనియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించి, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు జిలాల్లో ఎంసీసీ ఉల్లంఘన కేసులు 09 నమోదు చేయడం జరిగిందన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఉమాకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామానికి చెందిన యువ నాయకులు ఉమాకాంత్‌రెడ్డి జహీరాబాద్ ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆయ నకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ గుండప్ప , మెంబెర్ షేక్ ఫరీద్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, సత్యం ముదిరాజ్, గుడ్డు, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్యా.. ప్రచారం ముగిసింది

- పోటాపోటీగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం
- పతుల విజయం కోసం పత్నుల ప్రచారహోరు

నవతెలంగాణ-జహీరాబాద్



గతంలో ఎన్నడూ లేని విధంగా జహీరాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కుటుంబ సభ్యులను మినహాయిస్తే.. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్, బీజేపీ అభ్యర్థి బీ.బీ పాటిల్ కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటి తిరగడంతో పాటు.. మందిరాల్లో ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గతంలో ఎన్నడూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనని రెండు కుటుంబాల సభ్యులు..ఈసారి ఇంటింటి ప్రచారం చేపట్టడంతో ఎన్నికలపై స్థానికంగా తీవ్ర ఆసక్తి పెరిగింది. సురేష్ షెట్కార్ భార్య, కుమారుడితో పాటు కూతురు గిరిజా షెట్కర్ జహీరాబాద్ నియోజకవర్గంతో పాటు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ముమ్మర ప్రచారం చేశారు. చేయి గుర్తుకు ఓటేస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమంటూ ప్రజలకు వివరించారు. అలాగే బీజేపీ అభ్యర్థి బీ.బీ పాటిల్‌కు మద్దతుగా ఆయన కోడలు వచన పాటిల్, కుమారుడు సైతం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.గత 15 రోజులుగా ప్రతీ నియోజకవర్గ కేంద్రాల్లో వారి బంధువుల ఇండ్లల్లో బస చేస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో స్థానిక పార్టీ నేతల్లో ఉత్సాహం పెరిగింది. వారు కూడా విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో కుటుంబం, బంధుత్వంతో పాటు పార్టీ మిత్రులు అన్న అంశంపై ముమ్మర ప్రచారం కొనసాగిందని తెలుస్తుంది. మరి నియోజకవర్గంలోని ఓటర్లు ఏ కుటుంబానికి ఆదరణ చూపుతారో ఇంకొన్ని చూడాలి మరి.

ఏరులై పారిన మద్యం

- వైన్‌షాప్‌ల వద్ద నేరుగా పార్టీ నాయకుల వాహనాల్లోకి మద్యం లోడ్..
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-జహీరాబాద్



ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం నియోజకవర్గంలో మద్యం ఏరులై పారింది. వైన్ దుకాణాల ముందు ఆయా పార్టీల నాయకులు నేరుగా తమ వాహనాల్లో మందు కాటన్‌లను తరలించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా తాము 5 గంటల తర్వాతే చర్యలు తీసుకోగలుగుతామని సమాధానం చెప్పడంతో స్థానికులు అవాక్కయ్యారు. ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీల అభ్యర్థులు ఇచ్చిన టోకెన్లను మందు దుకాణాల్లో ఇచ్చి అక్కడ నుండి తమ తమ వాహనాల్లో మద్యం బాటిళ్లను తరలించినట్టు చర్చ జరుగుతోంది. మద్యం ప్రవాహాన్ని అరికట్టాలని జిల్లా ఉన్నతాధి కారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ.. కిందిస్థాయి అధి కారులు ఉన్నతాధికారుల, ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పట్టి ంచుకోలేరన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. జహీరాబా ద్ పార్లమెంట్ పరిధి గల పలు పార్టీలకు చెందిన నాయకు లు తమ ఫామ్‌హౌస్‌లకు, చెరకు తోటలకు మద్యాన్ని తరలిం చినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా స్థా ని క అధికారులు స్పందించి చర్యలు చేపడితే..ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకుంటారని ప్రజలు అంటున్నారు.

సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని భారీ ర్యాలీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నారాయణఖేడ్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముందుగా తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు, తనకోసం ఎన్నో కష్టాలు పడిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు గెలిపించినట్టు గానే.. ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను కూడా గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఈ నియోజవర్గానికి రూ.50 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. ఇప్పుడు ఎంపీగా కూడా కాంగ్రెస్ అభ్యర్థే గెలిస్తే.. ఈ ప్రాంత అభివృద్ధికి జోడెడ్ల లాగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ షెట్కార్, జిల్లా అధ్యక్షులు నిర్మల జగ్గా రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ శశికళ యాదవ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్, మండల అధ్యక్షులు మానిక్‌రావు, గుండె రావు పాటిల్, శ్రీకాంత్ రెడ్డి నారాయణ్ జాధవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రోడ్ షోకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు







నవతెలంగాణ-జిన్నారం

పటాన్‌చెరు పట్టణంలో శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్ షో కార్యక్రమానికి జిన్నారం మండల ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు నేతృత్వంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జానా బాయి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ నీరుడి శ్రీనివాస్, ఎంపీ అశోక్ , మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రాజు, యువనేత కొరబోయిన నరేష్, నారబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, నీలం శ్రీలత, జిన్నారం మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : పటాన్‌చెరు పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం జరిగిన సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగ్‌కి బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులతో కలిసి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున వెళ్లాయి.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాన్‌చెరు పట్టణానికి తరలి వెళ్లారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ చంద్రయ్య, స్థానిక నాయకులు సం పత్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, చంద్రారెడ్డి, రమణయ్య, మాజీ ఎంపీటీసీ రాజు, రమేష్ రెడ్డి, వెంకటయ్య, రాజ్ గోపాల్, నర్సింహారాజు, సతీష్, ఇమ్రాన్, నవీన్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-మనూర్

మండలంలోని బెల్లాపూర్, పుల్కుర్తి, దోసపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీగా సురేష్ షెట్కర్‌ను గెలిపిస్తే.. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సంగారెడ్డి, కె.దిగంబర్‌రెడ్డి, మారుతీ రావు, మోహన్‌రెడ్డి, దత్తు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం వివిధ గ్రామాల నుంచి నారాయణఖేడ్ మీదుగా శంకరంపేట్ వరకు బైక్ ర్యాలీ చేశారు.



కొండాపూర్ : మండల కేంద్రంలోని సైదాపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కాంగ్రెస్ మైనార్టీ నాయకుల హజి పటేల్ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధునే తప్పక గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తలారిరాజు, ఎం.ప్రవీణ్, నర్సింలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-మనూర్



నాగిలిగిద్ద, మనూర్ నుంచి నారాయణ ఖేడ్ వరకు బీజేపీ కార్యకర్తలు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీకి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సిద్ధయ్య స్వామి నిజనంద రెడ్డి, ఈశ్వరప్ప దత్తురెడ్డిలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జంగంపేట్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్‌గౌడ్ నేతృత్వంలో శనివారం నిర్వహించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సంక్షేమం, అభివృద్ధి జరిగిందని ఓటర్లకు వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్, జిన్నారం మాజీ ఉపసర్పంచ్ శంకరప్ప, జంగంపేట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : మండలం కేంద్రమైన మనూర్‌లో బీఆర్ఎస్ నాయకులు శనివారం గడప గడపకు ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేస్తున్నాయని తప్పా.. అభివృద్ధి మాత్రం చేయట్లేదన్నారు. బీఆర్ఎస్ ఉంటేనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యువ నాయకులు నాగేందం రావు, గాళరెడ్డి, మల్లేశం, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల పరిధిలోని తొగురుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రవి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగర వేయాలని.. వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, సుఖానంద్‌రెడ్డి, రామచంద్ర, శివరాజ్, అరుణ్‌కుమార్, గంగయ్య, సుధాకర్, జంగం స్వామి, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండలంలోని గొర్రెకల్, వట్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్‌గౌడ్, మధు, బసవరాజ్, సిద్ది రామప్ప, పద్మారావు, ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట మున్సిపల్ పరిధిలో 19వ వార్డ్ ఇంచార్జ్ బరాడి శివ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలిస్తే మెదక్ పార్లమెంట్ స్థానాన్ని ఒక విద్యావేత్తగా అన్ని విధాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాడన్నారు. కాబట్టి కారు గుర్తుకే ఓటేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్, రామ్మోహన్, పరిగి శ్రీనివాస్, మహమ్మద్, కృష్ణ, లక్ష్మణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో నాయకులు జిన్నా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలోని బృందావన్ వెంచర్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.













నీలం మధు గెలుపు తథ్యం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజును లక్ష మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కన గారి లింగం గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల పథకాలను ఐదు పథకాలను అమలు చేయడం జరిగిందని. ఉచిత కరెంటు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రైతు భరోసా, రైతు రుణమాఫీ,పథకాల గురించి ప్రచారంలో ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాతి లక్ష్మా గౌడ్, సీనియర్ నాయకులు బక్కన్న గారి ఎల్లా గౌడ్, ఉమ్మడి మండలాల మాజీ సొసైటీ చైర్మన్ దేశెట్టి లింగం, మాజీ సర్పంచ్ జలంధర్, మైనార్టీ సెల్ కన్వీనర్ రహీం, సాకలి బుర్రయ్య, మన్నె రమేష్, దుబాసి నర్సింలు, మెట్టు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-చేగుంట

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉమ్మడి చేగుంట మండలం నడుమీ తండలో శుక్రవారం రాత్రి ఘటన చోటుచేసుకుంది. ఎస్సై బాలరాజ్, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మాలోతు రమేష్ వయసు 34 సంవత్సరాలు, వృత్తి పార్ట్ టైం కంప్యూటర్ ఆపరేటర్, వాళ్ళ నిర్మించుకున్న రేకుల రూమ్‌లో ఉండగా వారి ఇంటి వెనకాల ఉన్న ట్రాన్స్ఫారం వద్ద పెద్ద శబ్దం వచ్చి మంటలు రాగా అదే సమయంలో వారి ఇంట్లో ఉన్న ఫ్యాన్ కాలిపోయి మెరుపులు వచ్చి కింద పడగా మాలోత్ రమేష్ డోర్ తీస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ వచ్చి కింద పడగా అదే సమయంలో మాలోత్ రమేష్‌ను అతని భార్య పట్టుకొనగా ఆమెకు కూడా కరెంట్ షాక్ వచ్చిందని రమేష్‌ను చికిత్స గురించి నార్సింగ్ చారి హాస్పిటల్ తీసుకొని వెళ్లగా అప్పటికే రమేష్ చనిపోయినాడని డాక్టర్ నిర్ధారించినాడు. భార్య అమృత ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

అబద్ధాల కాంగ్రెస్‌కు ఓటువేయవద్దు

గొప్ప విద్యావేత్త మాజీ కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డికి మద్దతునివ్వాలి
తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

గత ఎన్నికల్లో ప్రజలను తప్పు దోవపట్టించి అమలు కాని ఆరుగ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అబద్ధాల గ్యారెంటీలకు ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పి ప్రజల కష్టాలు తెలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి విద్యావేత్త మాజీ కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డికి ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారంతో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండడంతో ఉదయం నుండే ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలల వద్దకు వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన కనబడింది. గతంలో బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్‌తోనే రైతు సంక్షేమం జరిగిందని కాంగ్రెస్ పాలనలో రైతులకు విద్యుత్, రైతు బంధు లాంటి పథకాలను కూడా అమలు చేయని దుస్తితిలో ఉందని తెలిపారు. తిరిగి రైతు సంక్షేమం, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి లాంటి ఫతకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిపించాలని పేర్కొన్నారు. సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌కు ఓట్లేసి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాడి ఎల్లయ్య, జనార్ధన్, స్వామి, కృష్ణతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నీలం మధుకు పెరుగుతున్న ప్రజాధారణ



నవతెలంగాణ-కొల్చారం

ఎనలేని సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజాక్షేత్రంలో నిలిచిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు ప్రజలు ప్రజాదరణ పెరుగుతుందని ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం వారు పైతర గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధు ముదిరాజును గెలిపించాలని కోరారు. ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్లూకోస్ డబ్బాలను పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరిట పేద రైతుల భూములు గుంజుకుని వారి పొట్టన కొట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఏం మొహం పెట్టుకుని ప్రజలను ఓటు అడుగుతారని విమర్శించారు. సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు కుమ్మరి భూమయ్య, సీనియర్ నాయకుడు మాడబోయిన మల్లేశం, యూత్ అధ్యక్షులు అంతయ్య, నాయకులు మాడబోయిన శేఖర్ కార్తిక రాజు, కుమ్మరి శివకుమార్, తాటి మల్లేశం, ప్రవీణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి జూకల్ మల్యాపూర్ కమలాపూర్ పెద్ద శంకరంపేట తదితర గ్రామాలలో జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 420 మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని. ప్రస్తుతం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 ల బోనస్ ఇస్తామని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయలేదని విమర్శించారు. సింగూరు ప్రాజెక్టులో నల్లవాగు ప్రాజెక్టులో సాగునీరు ఉన్నప్పటికీ రైతులకు పంట పొలాలకు నీటిని అందించకుండా వేలకోట్ల రూపాయలు నష్టం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం బసవేశ్వర ప్రాజెక్టులు అనుమతులను రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. నిజమైన సెక్యులర్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమే అని ఆయన వివరించారు.. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెడ్పిటిసి విజయరామరాజు వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపిటిసి దత్తు నాయకులు సురేష్ గౌడ్ మాణిక్ రెడ్డి లింగయ్య పాండు రవి ఆయా గ్రామాలలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం తండా గ్రామానికి చెందిన కేతావత్ స్వామి చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. తన తాత అనారోగ్యానికి హాస్పిటల్లో చూపించడం వల్ల, పెళ్లి ఖర్చుల కోసం చేసిన అప్పులు పెరిగిపోయి ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్థాపం చెంది శనివారం పొలం వద్దకు వెళ్లి చెట్టుకి చున్నితోని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

ఈటెల రాజేందర్‌కు బోనాలతో స్వాగతం



నవ తెలంగాణ-నర్సాపూర్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా శుక్రవారం రాత్రి బీజేపీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో భారీ రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బిజెపి ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే రోడ్ షో కార్యక్రమానికి వచ్చిన ఈటల రాజేందర్ ను ముందుగా నర్సాపూర్ మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు.

మద్యం దుకాణాలు బంద్



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రెండు వైన్ షాపులను శనివారం సాయంత్రం 6 గంటలకు ఎక్సైజ్ అధికారులు బందు చేశారు. సోమవారం వరకు మద్యం షాపులు బందు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. తిరిగి మంగళవారం మద్యం షాపులు తీయడం జరుగుతుందన్నారు.

బీజేపీని ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం

నవతెలంగాణ-మెదక్

రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను కాపాడుకునేందుకు బీజేపీని ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని జంభికుంట, రామ్ నగర్ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించి, ఇండియా కూటమి కాంగ్రెస్‌ను గెలిపించాలని మెదక్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. మోడీ బిజెపి ప్రభుత్వం గత 10 ఏళ్ల నుంచి బీజేపీ పాలనలో పేదలకు గొప్పలు చెప్పూ, పెద్దలకు వరాలు ఇస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని, పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేశారన్నారు. రైతులకు వ్యతిరేకంగా మూడు వ్యవసాయ చట్టాలు తెస్తే 13 నెలలు రైతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి 750 మంది ప్రాణాలు కోల్పోయి, చట్టాలను వెనక్కి తిప్పి కొట్టారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేషభాషలతో ప్రపంచ దేశాల్లో ప్రచారం చేసుకోవడం తప్ప, ప్రజా సమస్యలు పరిష్కరించింది లేదని ఎద్దేవా చేశారు. యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ప్రతి ఏటా ఇస్తామన్న రెండు లక్షల కొలువులు ఇవ్వలేదని, ఇంటింటికి అయోధ్య అక్షింతలు మాత్రం ఇచ్చి పంపిండన్నారు. అభివృద్ధిలో ఇతర దేశాలు పోటీ పడుతుంటే ధరల పెరుగుదలతో పోటీపడే స్థితికి మన దేశాన్ని దిగజార్చారని విమర్శించారు. సొమ్మొకడిది సోకొకడిదని ఈ దేశంలో పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల పొట్టగొట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారు. ఒకే దేశం ,ఒకే పన్ను అని జీఎస్టీని తెచ్చి ప్రతి సరుకు మీద పన్ను విధించారని, అదాని, అంబాని లాంటి వారికి లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. మనకు మాత్రం తినే తిండి మీద ,ఉప్పు, పప్పు మీద, నూనెలు, కూరగాయల మీద, పండ్లు తోముకునే పేస్టు మీద, పడుకునే మంచం మీద, చదువుకునే పుస్తకాల మీద,ఆఖరికి పసిపిల్లల పాల ప్యాకెట్ల మీద కూడా దయ దక్షిణ్యాలు లేకుండా పన్నుల మీద పనులు వేసి సామాన్యుల వెన్ను విరుస్తున్నారన్నారు. చివరికి శవ పేటికలపై కూడా జీఎస్టీ పన్ను వేసిందన్నారు. ఎన్నికల సమయంలో పౌరసత్వం తీసుకొచ్చిందన్నారు. రాజ్యాంగ సంస్థలను తమవైపు తిప్పుకొని, రాష్ట్రాలలో ప్రభుత్వాలను పడగొట్టిందన్నారు. నాయకులను తమ పార్టీ వైపు లొంగ తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. మల్లేశం, బస్వరాజు, జిల్లా కమిటీ సభ్యులు గీత, నాయకులు నాగమణి దుర్గా, యాదగిరి, పాల్గొన్నారు.



ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలి

- పార్లమెంట్ సెగ్మెంట్ లో 2124 పోలింగ్ కేంద్రాలు,18,28210 ఓటర్లు
- పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో నిజాయితీగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ బాలస్వామి, సిద్దిపేట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పై తీసుకుంటున్న చర్యలు, జిల్లా వ్యాప్తంగా ఓటర్స్ వివరాలు పోలింగ్ స్టేషన్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఈవిఎం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు పిఓఏపిఓ, వివరాలు రిజర్వ్ లో ఉన్న బియుసియు వివి ఫాట్స్, కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సర్వీస్ ఓటర్స్ వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్ సిసి టీవీ డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్స్ పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదన్నారు. స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషేధించడం జరిగిందన్నారు. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషేధమన్నారు. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదన్నారు. పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధమని, ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదని వెల్లడించారు. ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు.పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని, పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పర్యవేక్షణ చేస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 45 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో లాండ్ ఆర్డర్ కు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదనపు బలగాలు, డిఎస్పి, సిఐ స్థాయి నుంచి బందోబస్తు నిర్వహిస్తారని 48 గంటల పోలీసులు శాఖ అప్రమత్తంగా ఉంటుందన్నారు. మొత్తం 171 కేసులకు గాను 241 మందిని బైండోవర్ చేశామన్నారు. ఈ ఎన్నికల్లో 88 లక్షల నగదు, 3,400 లీటర్ల మద్యం, 2000 క్వింటాళ్ల పీ డీ ఎస్ బియ్యం ను సీజ్ చేశామని మొత్తం రూపాయలు 1కోటి 45 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఎన్నికల పర్యవేక్షకులు హరిదీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపు ఖాయం.. తేలాల్సింది మెజార్టీ

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి



నవతెలంగాణ-మెదక్

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని, మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనలు, కార్నర్ మీటింగ్, ప్రజలను కలవడం, మమేకం కావడం వంటివి నిర్వహించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రజల్లో చక్కటి స్పందన వచ్చిందని, అత్యధిక సంఖ్యలో కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అక్కరకు రాని, అమలుకు నోచుకోని బడ్జెట్‌కు పొంతన లేని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేశారన్నారు. దీన్ని తిప్పికొట్టే విధంగా బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేస్తమని ప్రజలు చెప్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలు చాలా కష్టపడ్డారని, మరో రెండు రోజులు మరింత కష్టపడాలని కోరారు.

ప్రజాధరణ కలిగిన పార్టీ బీఆర్ఎస్

బీఆర్ఎస్ ప్రజా ఆదరణ ఉన్న పార్టీ అని, కేసీఆర్ ఆశీస్సులతో, మాజీ మంత్రి హరీష్ రావు ప్రోత్సాహంతో ఏడు నియోజకవర్గాల్లో ప్రచారం చేశామన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపు ఖాయమైందని, మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉందన్నారు. ప్రత్యర్థులతో పోటీ లేకుండా ఘన విజయం సాధించబోతున్నట్లు తెలిపారు. రాజకీయ విలువను పాటిస్తూ ప్రజలకు ఏమీ చేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఉద్యమానికి కంచుకోట అయిన ఉమ్మడి మెదక్ లో బీఆర్ఎస్ మరోసారి గెలువబోతున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతికాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఇంత త్వరగా ప్రజా ఆదరణ కోల్పోతుందని ఎవరూ ఊహించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రిమోట్ ఢిల్లీలో ఉంటుందని, సీఎం సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని తెలిపారు. కాంగ్రెస్ అమలుకానీ హామీలను ఇచ్చి మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. నీచమైన పనులు, కుట్రలు చేస్తున్న రఘునందన్ రావు ను నమ్మొద్దు అని తెలిపారు. ఫేక్ వీడియోపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ షెరి సుభాష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, నాయకులు కంటా రెడ్డి తిరుపతి రెడ్డి, బట్టి జగపతి, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజనుల అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను పట్టించుకోలేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి గిరిజనుల పూర్తి మద్దతు
- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ జాక్ చైర్మన్ కరాటే రాజునాయక్



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనె గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికే ఓటేసి గెలిపిస్తామని గిరిజన తాండాలు కోడై కూస్తున్నాయని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ఓయూ జాక్ చైర్మన్ కరాటే రాజునాయక్ వెల్లడించారు. శనివారం నర్సాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో గిరిజన సంఘ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి నియోజకవర్గాలలోని 231 గిరిజన తాండాలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. గిరిజన తాండాలలో బీఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్నారని, కేసీఆర్ నామస్మరణతో తాండాలు మారుమ్రోగిపోతున్నాయని వెల్లడించారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకున్నారని ఎద్దేవా చేశారు. 2471 తాండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కె దక్కిందని, 2471మంది గిరిజన బిడ్డలు సర్పంచ్ లు కావడం జరిగిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి తాండాకు సీసీ రోడ్లు, విద్యుత్ స్తంబాలు, గ్రామపంచాయతీ భవనాలు, మంచి నీరు అందడం జరిగిందని వెల్లడించారు. 20 రోజుల పాటు మద్దతు తెలిపిన గిరిజన సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో గిరిజనులందరూ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాబ్యానాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బంజారా, ప్రధాన కార్యదర్శి రోహిత్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రెఖ్యానాయక్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోహన్నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న కాంగ్రేస్ పార్టీ ప్రచారం

- వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసి ఆదుకున్న కాంగ్రేస్



నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే ఓటేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డిలు పేర్కొన్నారు. నేటితో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో స్పీడును పెంచింది. మనోహరాబాద్ మండంలోని లింగారెడ్డిపేట, వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలలో ప్రచారాన్ని ఇంటింటి ప్రచారాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేసి నిరుపేద ప్రజలను ఆదుకుందన్నారు. అనేక కుంబకోణాలతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను నిలువునా ముంచిందని, అన్ని పథకాల్లో కమీషన్‌లతో పథకాలు తీసుకువచ్చిందన్నారు. నిరుపేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు ఇందిరమ్మ పాలన కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని సూచించారు. గ్రామాలలో పనులేక వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉపాధిని పొందాలనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఉపాధిహామీ పథకాన్ని తీసుకువచ్చి ఆదుకుందని పేర్కొన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రతి ఒక్కరు అభ్యర్థి నీలం మధుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివవ్వగోని పెంటాగౌడ్, శంకరయ్య, వెంకటాపూర్ అగ్రహారంలో అంబపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కాం స్టార్లు అంతా కాంగ్రెస్‌లోనే

- స్కాంలు కావాలా స్కీంలు కావాలా కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు పంది కొక్కుల్లా దోచుకుండ్రు
- బిజెపి రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్, ఆకుల విజయ



నవతెలంగాణ-మెదక్

దేశంలోని స్కాం స్టార్లు అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్, ఆకుల విజయ పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ జోకర్ పార్టీ అయిందని, అద్దంకి దయాకర్ కు దిమాక్ లేకుండా అయిపోయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎవరిని ఎలా కంట్రోల్ చేయాలో బిజెపికి తెలుసని తెలిపారు. రామనామం అనే హక్కు బిజెపి కార్యకర్తలకు ఉందన్నారు. హిందువుల మనోభావాలను కించపరుస్తూ ఉంటే కాంగ్రెస్ లో ఉన్న హిందువులకు సోయి, సిగ్గు అనేది లేదా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఏం చేశారని ప్రశ్నించారు. మోడీ ట్రిపుల్ తలక్ తెచ్చి ముస్లిం మహిళలకు బరోసా కల్పించారన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు మద్యం నదుల్లా ప్రవాహించిందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు కేసీఆర్ ఎవరికిచ్చారని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో కవిత ఊచలు లెక్కపెడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు ఎక్కడ విలువ ఉందని అడిగారు. ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ జూటా మాటలు చెప్పి పదేళ్లు పంది కొక్కుల కంటే ఎక్కువ దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ మీద కోపంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లు వేశారని వెల్లడించారు. దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. స్కాం లు కావాలా స్కీం లు కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజా నాయకుడు రఘునందన్ రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంజా విజయ్ కుమార్, నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు ఓటు వేసి గెలిపించాలి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలలో ఐదు పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల శ్రీనివాస్, సిద్ధ గౌడ్, వెంకట రాములు, డాక్టర్ రాములు, తలారి యాదగిరి, మాజీ వార్డు సభ్యుడు లెంక రాజు, మరికిలి వెంకట్, మహేష్, పద్మారావు, రాజు, యేసు, అల్లూరి, సుధాకర్ తదితరులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులతో ప్రజలలో సంక్షేమ పథకాలు అమలు జరిగాయని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కూచన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేరి నారాయణరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీలో ఆకర్షితులై పార్టీలో చేరారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బయ్యన్న, నాయకులు గొల్ల వెంకటి,వెంకట్ రాములు,యాదగిరి, లింగాల వసంత్ కుమార్, కుమార్, సాయిలు,గొల్ల వేణు, గౌడ శ్రావణ్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు టి మల్లయ్య, రేఖమయ,మద్దెల భాస్కర్, దుబాష్, భూమేష్ , చాంద్ పాషా తదితరులు, పాల్గొన్నారు

మోడీ వస్తే రైతులకు గడ్డుకాలం



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్రంలో మళ్లీ మోడీ ప్రభుత్వం వస్తే రైతులకు గిట్టుబాటు ధర కాదు కదా కనీసం గడ్డి ధర కూడా దక్కదని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మోడీని ఓడించి ఇంటికి పంపాలన్నారు. కాంగ్రెస్ అధికారం కొస్తే స్వామినాథ సిఫార్సులను అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయన చెప్పారు. తెలంగాణలో ఒక సీటు కెసిఆర్ పార్టీ అభ్యర్థులు గెలవరని గెలిచిన వారితో ఒరిగేది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం వస్తేనే రైతు సంక్షేమానికి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాదవ్ రావు, రామ్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలోని ఓటర్లందరూ తప్పకుండా ఓటు వేసి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి కోరారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లోక్ సభ ఎన్నికల పోలింగ్ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు 13వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం మంజూరు చేసిందని అందరూ తప్పకుండా ఓటు వేయాలని ఆయన కోరారు.

భారీ మెజార్టీతో నీలం మధు విజయం ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

భారీ మెజార్టీతో మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ అన్నారు. శనివారం నంగునూరు మండలం పాలమకుల గ్రామంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన ఉందని, గ్రామంలో ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్కే ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద ప్రజల కోసం బస్సు ఫ్రీ, కరెంట్ ఫ్రీ, లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా చేశారని గత ప్రభుత్వంపై విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వైపు మొగ్గుచూపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. అలాంటి కాంగ్రెస్కు మరోసారి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్న ంభారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిప్పని రాజేందర్, కర్ణాకర్ రెడ్డి, శ్యాం రెడ్డి, తిరుపతి, రోహిత్, రాజేందర్, సుద్దాల మహేందర్, వర్దోలు సాగర్, హరీఫ్, రియాజ్, సంపత్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పార్లమెంటులో కాంగ్రెస్దే విజయం



నవతెలంగాణ-అక్కన్నపేట

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని అక్కన్నపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, కట్కూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ భూపతి ముకుంద రెడ్డి అన్నారు. శనివారం అంతక పేట, కట్కూరు గ్రామాలలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో, 5 గ్యారెంటీలు అద్భుతంగా అమలవుతున్నాయని, రాబోవు ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ కూడా చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అంతకపేట అధ్యక్షులు కాశబోయిన రవి, కట్కూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లంగుల రాజు, ఎంపీటీసీ సుదీష్ణ, బుచ్చిరెడ్డి, ప్రసాద్, నారాయణ, లింగారెడ్డి, పంజా అనిల్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శైలేంద్ర రాజు, కోల లక్ష్మారెడ్డి, పింగిలి శ్రీనివాస్ రెడ్డి, రామంచ హనుమంత్ రెడ్డి, కామాద్రి వెంకటస్వామి, సతీష్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, ప్రమోద్ కుమార్, యువత అధ్యక్షులు బండి రాజు, అఖిల్ జగదీష్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్లో పలువురు చేరిక



నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్పేట భూంపల్లి మండల పరిధిలోని నగరం, తాళ్లపల్లి గ్రామాలకు చెందిన బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జీడిపల్లి రమేష్, మండలాధ్యక్షుడు గడ్డం యాదగిరి, చౌదర్ పల్లి బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షుడు రమేష్, కుమ్మరి సంఘం అధ్యక్షులు రాజు, ప్రశాంత్ పలువురు శనివారం కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికయ్యారు. ఈ కార్యక్రమంలో పోతారెడ్డిపేట ఎంపీటీసీ మంద చంద్రసాగర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల జనరల్ సెక్రటరీ కోనపురం బాలు యాదవ్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్లు గుండ శంకర్, ప్రతాప్, భీంరావు, బాత్తే వెంకటేశం, రవి, బొమ్మెర శ్రీధర్, జగన్, రమేష్, యాదగిరి తదితరులున్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని బ్యాటరీ రిపేర్ మెకానిక్ పొలసు సాయి అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రకి చెందిన బ్యాటరీ మెకానిక్ పొలసు సాయి (22) ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు తన చెప్పులు తెగిపోయాయని కుట్టించుకోవడానికి వెళుతున్నానని తిరిగి వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా సమాచారం లభించలేదు. పొలసు సాయి అతని బావ బ్యాటరీల శేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తెలిసిన వారు సెల్: 8712667328 నెంబర్కు సంప్రదించాలని భూంపల్లి ఎస్ఐ రవికాంత్ రావు కోరారు.

మెదక్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే.

- ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి.



నవతెలంగాణ-తొగుట

ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా మెదక్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. శనివారం మండలంలోని చందాపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకమే ఈనాటి ఉపాధి హామీ పథకం కొనసాతుందన్నారు. పేదల పక్షాన నిలబడి ముందుచూపుతో కాంగ్రెస్ ప్రభు పథకం ఏర్పాటు చేయడంతో నిరుపేదలకు చేయూతగా నిలించిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రుణం తీర్చుకునే అవకాశం మన మెదక్ ప్రజలకు దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. మన బీసీ బిడ్డ నీలం మధుకు పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అక్కారం సత్తయ్య, సత్తయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు సత్తయ్య, కరుణాకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- తొగుట సీఐ లతీఫ్



నవతెలంగాణ-రాయపోల్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం, వడ్డేపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కేంద్ర బలగాలు, సిఐఎస్ఎఫ్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ గురించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుపతి, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు, సిఐఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని 20 వార్డులో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ తెలిపారు.

పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం

- అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికల ముందు రోజు ఎన్నికలు జరిగే రోజు రేపు, ఎల్లుండి, నిర్వహించవలసిన విధుల గూర్చి చేర్యాల సర్కిల్ పరిధిలో ఉన్న రూట్ మొబైల్ అధికారులకు, సిబ్బందికి, పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి, క్యూఆర్టీ అధికారులకు, సిబ్బందికి శనివారం చేర్యాల పట్టణంలోని శివాని ప్రసన్న ఫంక్షన్ హాల్లో అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ట్రైనింగ్ నుంచి వచ్చిన ఎస్ఐలు, కానిస్టేబుళ్లకు మీ సర్వీసులో మొదటి అనుభవం సర్వీస్ మొత్తం గుర్తుండి పోతుందని, ఎవ్వరు కూడా స్వంత నిర్ణయాలు తీసుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. ప్రతి ఒక్కరికి డ్యూటీ టికెట్తో పాటు విధుల గురించి బుక్ లెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆ బుక్ లెట్ను చదువుకొని విధులను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈవీఎం, వివి ప్యాడ్, ఎన్నికల సామాగ్రి రక్షణ పూర్తి బాధ్యత రూట్ మొబైల్ అధికారులదని సూచించారు. రూట్ మొబైల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద 24%, వాహనాలు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలన్నారు. సంబంధిత రూట్ మొబైల్లో ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. రూట్ మొబైల్కు సంబంధించిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా అవాంఛనీయమైన సంఘటనలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకొని పరిష్కరించాలని, వెంటనే సంబంధిత పోలీస్ ఉన్నత అధికారులకు తెలుపాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని, రాబోయే 72 గంటలు చాలా ముఖ్యమని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ సామాగ్రిని వదిలి వెళ్ళవద్దని తెలిపారు. ప్రతి ఎన్నిక ఒక కొత్త అనుభవాన్ని నేర్పిస్తుందన్నారు. అధికారులు సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది గుమికూడా వద్దని సూచించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా నిర్భయంగా ఓటు వేసే విధంగా అన్ని రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ ఎల్. శ్రీను, చేర్యాల ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, రూట్ మొబైల్ అధికారులు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది అధికారులు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

- బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాలని గ్రామస్తుల రాస్తారోకో



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన పుల్ల పరశురాములు అదే గ్రామానికి చెందిన నాగరాములు, ఇంటికి డ్రిల్లింగ్ చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. ఇంటిపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని అధికారులకు సూచించినప్పటికీ పట్టించుకోకపోవడం వల్లే పరశురాములు మృతి చెందడం జరిగిందని ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందజేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ గజ్వేల్కు రాలే

- హరీశ్ రావు అబద్ధాలు మానుకో
- మాజీ ఎమ్మెల్యే తూముకుంట. నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజలు కేసీఆర్పై నమ్మకంతో మూడుసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే మొఖం కూడా చూపించడం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రెండుసార్లు ముఖ్యమంత్రి చేసిన కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పది సంవత్సరాల్లో ఇంద్ర పార్క్ నుంచి కోట మైసూర్ వరకు రోడ్డు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ రింగ్ రోడ్డు పూర్తి కాలేదన్నారు. గజ్వేల్లో బస్టాండ్ కూల్చివేసి వదిలిపెట్టి ఎన్నికల ముందు నిధులు మంజూరు చేసిన హరీష్ రావు సిద్దిపేటలో మాత్రం ఆరు నెలల్లో పాత బస్టాండ్ కూలగొట్టి నిర్మాణం చేసుకున్నారన్నారు. గజ్వేల్లో మాత్రం 50 లక్షలతో ఐదు కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ నిర్మిస్తే ప్రజలకు అందుబాటులో ఉందా అని ప్రశ్నించారు. పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్లో ఊర చెరువు పది సంవత్సరంలో సుందరీకులను కాలేదని సిద్దిపేటలో కోమటి చెరువుకు 150 కోట్లు వెచ్చించి నిర్మాణం చేశారని, ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, పార్టీ నాయకులు మల్లారెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు సర్దార్ ఖాన్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, నక్క రేగొండ, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మైనార్టీ నాయకులు అజ్జర్, సమీర్, మతిన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరిన బీఎస్పీ మండలాధ్యక్షుడు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ మండల అధ్యక్షుడు అందే భూపాల్ దుద్దెడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఐదు నెలల కాలం నుంచి ఒకటైన ప్రజలకు ఉపయోగపడే పని చేయడం లేదని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటలు తప్ప చేతలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్,రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ ర్యాగాళ్ల దుర్గయ్య,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, ఎంపీటీసీ పెద్ద సాయి గారి యాదగిరి, గురజాడ బాలాజీ, సీనియర్ నాయకులు దోమల ఎల్లం, మంద శ్రీనివాస్ రెడ్డి, జిత్ర రాజు, అంద యాదగిరి, రాజేష్, పిల్లి నాగరాజు, గోనే శ్రీనివాస్, చిక్కుడు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయ మని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేటలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్గా అందరికి సుపరిచి తుడైన వెంకట్రామరెడ్డికి ఎంతో పరిపాలన అనుభవం ఉందన్నారు. కష్ట కాలంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆయనకు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తారన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం కోచింగ్ కేంద్రాలు, వృత్తి నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేస్తారని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు ఉచితంగా అందిస్తారని పేర్కొ న్నారు. అర్హులైన వారికి రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పిస్తారని, ఓటు వేసే ముందు ఆలోచించాలని కోరారు. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేట పురిటిగడ్డగా నిలిచిందని, మరోసారి సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీలతో తెలంగాణకు ఒరిగేదేమి లేదని, తెలంగాణకు బీఆర్ఎస్, కేసీఆర్ శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్లో చేరిక



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్, బీజేపీ నుంచి దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మండల పరిధిలోని వరదరాజు పల్లి మాజీ సర్పంచ్ కోతి భుదవ్వ కనకయ్యతో పాటు గ్రామంలో సుమారు 100 మంది కార్యకర్తలకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, దుబ్బాక కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం ముదిరాజ్, నాయకులు నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పి.వెంకటేష్ రెడ్డి, అక్కరం. సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్కు మద్దతుగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుని గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో 10వ వార్డు అంబేద్కర్ నగర్లో వార్డు కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్, ఎస్ఎస్యుఐ రాష్ట్ర కో ఆర్డినేటర్ దాసరి రాజు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మలు ఇంటింటి పప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. శనివారం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మతోన్మాద బీజేపీ పార్టీ అన్యాయానికి పాల్పడుతుందనీ, నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెట్టిందనీ, అగ్నిపత్ స్కీం తీసుకొచ్చి ఆర్మీ జవాన్లను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. కార్మిక కోడ్లను రద్దు చేస్తూ కార్మికులకు వ్యతిరేకంగా 29 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని, కోట్లాది కార్మికులను తీవ్రంగా అన్యాయనికి గురి చేశారన్నారు. నూతన విద్యావిధానం తీసుకొచ్చి విద్యార్థులను చదువులకు దూరం చేసే దిశగా ప్రయత్నం చేస్తుందని, స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలు తీసేసి జ్యోతిష్య శాస్త్రం అమలుపరుస్తూ సాంకేతిక, సృజనాత్మకత విద్యను విద్యార్థులకు దూరం చేసే దిశగా కుట్రలు చేస్తుందన్నారు. జీఎస్టీని విధించి ధరలు పెంచారన్నారు. కార్మికుల, విద్యార్థుల, కర్షకుల కుటుంబాలకు న్యాయం చేకూరాలంటే ఇండియా కూటమిని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మీరు వేసే ఓటు మీ భవిష్యత్తుకు ఒక మార్గం అయ్యేలా, మీ భవిష్యత్తును తీర్చిదిద్దేలా ఉండేలా ఓటు వేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు సతీష్, రాకేష్, అర్జున్, రాకేష్, వరుణ్, సాజిద్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అక్కన్నపేట అంతా కాంగ్రెస్ వెంట

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య



నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని, పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందని అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య అన్నారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కన్నపేట మండలంలోని జనగామ, నందారం, రామవరం, గ్రామలలో మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని 5 గ్యారంటీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిందని, మిగిలినది ఎన్నికలు తర్వాత పూర్తి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, డైరెక్టర్ బండి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు సుగూర్తి బాలరాజు, జనగామ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు పరుశరాములు, ఉపాధ్యక్షులు వంగపల్లి రాజు, పూదరి రాజయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్, బైతి బీరయ్య, కుమార్, లింగాల కనుకయ్య, ఎండీ జహంగీర్ పాషా, పబ్బోజు నవీన్, బొమ్మ రాజు, లింగాల కనుక రాజులతో పాటు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ-తొగుట

గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డికి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్య క్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గుడికందుల గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డికి ప్రజలంతా మద్దతు పలుకుతున్నారు. గత ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథ కాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. గత ఎన్నికలలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చిన వెంటనే ఈడి దర్యాప్తు సంస్థలతో వేదిస్తూ కేంద్రంలో ఉన్న బీజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ మెజారిటీకి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

72 గంటలు అప్రమత్తంగా ఉండాలి


నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

లోక్ సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించే రూట్ మొబైల్, పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు గ్రామ శివారు లావణ్య గార్డెన్లో రూరల్ సిఐ శ్రీను విధుల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాజగోపాలపేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి, చిన్న కోడూరు ఎస్ఐ బాలకృష్ణ,బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, రూట్ మొబైల్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు మద్దతుగా బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మద్దతుగా మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, పంజా అఖిల్, చిరంజీవి, కొమ్ము మల్లికార్జున్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



లచ్చపేటలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక: దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 10, 11 వార్డుల్లో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్కు మద్దతుగా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పడాల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు 100 రోజుల్లో అమలు చేసిన ఐదు గ్యారంటీలను వివరిస్తూ. చేతి గుర్తుకు ఓటు వేసి మధు ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎండి.రఫీ, శరబయ్య, అన్వర్, అప్సర్, సలీం పాల్గొన్నారు.

నీలం మధు విజయం కోసం న్యాయవాదుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు న్యాయవాదులు శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేసిందని ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలబోతున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఆగస్టు 15వ తేదీలోపు రెండు లక్షలు రుణమాఫీ చేయడానికి ఎవ్వరు అడ్డు పడొద్దని దేవుడిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామకృష్ణ, ప్రవీణ్, కుమార్, రమేష్, రాజకుమార్, బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, నవీను, మురళి, తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికలపై కంప్యూటర్ ఆపరేటర్లు శిక్షణ

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



లోక్ సభ ఎన్నికల పోలింగ్ శాతం వివరాల సేకరణ కోరకు నియోజకవర్గాల వారిగా నియమించిన కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లాలో గల 4 శాసనసభ సెగ్మెంట్ల పరిధిలో సంబంధించి పోలింగ్ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమైన తర్వాత ప్రతి రెండు గంటలకోకసారి 9, 11, 1, 3, 5, 6 తర్వాత పూర్తి ఓటింగ్ శాతాన్ని సెక్టర్ అధికారులతో సంప్రదించి ఓటింగ్ శాతం వివరాలను తెలుసుకొని కంప్యూటర్ ఆపరేటర్ జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించి ఒక్కో తహశీల్దార్‌కు బాద్యత అప్పగించారు. సెక్టర్ అధికారులతో సమన్వయంతో కేటాయించిన సమయానికి పోలైన ఓట్ల వివరాలు, పోలింగ్ శాతాన్ని పోలింగ్ స్టేషన్ వారిగా సెకరించాలని ఆపరేటర్లుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, ఎలక్షన్ సూపరిండెంట్ మదుసూధన్ తదితరులు పాల్గొన్నారు....

ఉపాధి హామీ కూలీల రైతుల పక్షాన పోరాడే సీపీఎం పార్టీని గెలిపించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అడివయ్య



నవతెలంగాణ-కొమురవెల్లి

ఉపాధి హామీ కూలీలు రైతుల పక్షాన పోరాడే సిపిఎం పార్టీని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయినాపూర్, గురువన్నపేట, గ్రామాలలో సిపిఎం అభ్యర్థి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు ,కౌలు రైతులకు మేలు జరగాలంటే తిరిగి వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవడం వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ ని ఓడించడమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్న బీజేపీ కి బుద్ధి చెప్పాలన్నారు. మే 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి గుర్తు సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తడూరి రవీందర్, అత్తిని శారదా, మండల కమిటీ సభ్యులు తెలు ఇస్తారి వుల్లంపల్లి నరసవ్వ, సున్నం యాదగిరి, కానుగుల రాజు, తడకపెల్లి శ్రీనివాస్, ఏదుల కష్ణ ,వుల్లంపల్లి సాయిలు, రవి, నర్సింలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

పల్లె పల్లెన కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



మండలం పరిధిలోని చేబర్తిలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, దామం కుంటలో కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు, అద్వర్యంలో శనివారం మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సుస్థిర పరిపాలన కోసం కాంగ్రెస్ పార్టీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనం అంజనేయులు, కుమార్ యాదవ్, రవి గౌడ్, శంకర్ యాదవ్, బాల చంద్రం, టప్ప రాజు, తదితరులున్నారు.

రోడ్డుషోకు బీజేపీ శ్రేణుల బైక్ ర్యాలీ

నవతెలంగాణ-మర్కుక్



బీజేపీ అగ్రనేత మాజీ మంత్రి ఈటల రాజేందర్ గజ్వేల్ నిర్వహించిన రోడ్డు షోకు బీజేపీ మర్కుక్ మండలాద్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అద్వర్యంలో శనివారం బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీ తో భారీగా తరలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు ఎన్నికలలో బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునంద్ రావును భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సింగం సత్తయ్య, మండల ఉపాద్యాక్షులు తాడూరి మహేశ్ గౌడ్, రాజేందర్ సింగ్, కొమ్మరయ్య, గంధమల్ల చంద్రశేఖర్, మహేందర్, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-రాయపోల్




బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలవడం జరిగిందని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. శనివారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో జంగపల్లి మల్లయ్య అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగపల్లి మల్లయ్య అకాల మరణం తీవ్రంగా కలచి వేసిందని ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, అనాజీపూర్ బూతు అధ్యక్షులు కర్రోని యాదగిరి, పుల్లె స్వామి బీజేపీ సీనియర్ నాయకులు రాచకొండ రవి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

2482 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమై బందోబస్తు
అధునాతన సాంకేతిక ఉపయోగించి ఎన్నికలు నిర్వహిస్తున్నాం
సీపీ డాక్టర్ బి. అనురాధ..

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



లోక్ సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, 2482 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమై బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ. డాక్టర్ బి. అనురాధ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 13న లోక్ సభ ఎన్నికల సందర్భంగా 1010 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 122 క్రిటికల్/సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ కోసం 105 మొబైల్ పార్టీలు, 26 క్విక్ రెస్పాన్స్ టీమ్స్, 06 స్ట్రైకింగ్ ఫోర్స్, 04 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి వెబ్ కాస్టింగ్ చేయడం జరిగిందని, నిఘా కోసం ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు ఉంటుందని, సీవిజిల్ యాప్ ద్వారా ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

నిరుపేద మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని సిద్దన్న పేట గ్రామానికి చెందిన గరిపల్లి ఎల్లయ్య (నెల్లుట్ల పురుషోత్తం వాళ్ళ బావ) నంగునూరు గ్రామంలో జీవనోపాధి కోసం పనికి వెళ్లి ఓ బిల్డింగ్‌పై నుంచి పడి చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 50కేజీల బియ్యాన్ని అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైన అండగా ఉంటుందని వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, గుంటుపల్లి నరేందర్, దాసరి కిషన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాగుల కనకయ్య, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవులపల్లి రాజు, గుంటుపల్లి శ్రీను, దేవులపల్లి దేవేందర్, దేవులపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా నియోజకవర్గానికి ఏం చేశావు బండి సంజయ్

- ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ఎంపీగా వెలిచాల రాజేందర్ రావునే గెలిపించండి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కరీంనగర్ ఎంపీగా ఐదు సంవత్సరాల కాలంలో బండి సంజయ్ హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏం చేశావో చెప్పాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాంపల్లి గుడిలోనే చెప్పిన మందు మద్యం తినే నువ్వు హిందువువా.. వెజిటేరియన్ తినే నేను హిందువును బండి సంజయ్ చెప్పాలన్నారు. వినోద్ కుమార్ 5 సంవత్సరాలు ఎంపి, ప్రణాళిక



సంఘం వైస్ చైర్మన్‌గా ఉండి హుస్నాబాద్ నియోజకవర్గానికి వెంట్రుక మందం పని చేయలేదన్నారు. నన్ను బలపరచి. రాజేందర్‌రావు ఎంపిగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గన్ని ఎమ్మెల్యేగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పుడున్న 100 పడకల హాస్పిటల్‌ను 250 పడకల ఆసుపత్రి గా మారుస్తాం దానిని మరింత అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వాన్ని కూలగొడత అంటున్నా కేసీఆర్, బీజేపీలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే తడాఖా చూపిస్తామన్నారు. ఎన్నికల హామీల్లో ప్రధానంగా తెలంగాణ అక్కా చెల్లెళ్ళకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 రూపాయలకి గ్యాస్ సిలిండర్, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ అందిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, లక్ష్మారెడ్డి చిత్తారి పద్మ, మండల అధ్యక్షుడు బంక చందు, కోమటి సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు......

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

- రాబోయే 72 గంటలు అప్రమత్తంగా ఉండాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలిటరీ
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

రాబోవు 72 గంటలు చాలా కీలకమని అక్రమంగా మద్యం, డబ్బులు తరలించే అవకాశం ఉంటుందని విధుల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి అనురాధ ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉన్న స్ట్రాంగ్ రూమ్, పట్టణంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని, జిల్లెల్ల గడ్డలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సందర్శించారు. అనంతరం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దిపేట సిపి మాట్లాడుతూ చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈవీఎంస్ భద్రపరిచిన రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిసర ప్రాంతాలను ఈవీఎంస్ భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు మొత్తం 2482 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలిటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ 11, స్టాటికల్ సర్వలెన్స్ టీమ్స్ 11, మోడల్ కండక్ట్ కోడ్ టీమ్స్ 26 ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ స్టేషన్ లు 1010, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు 122, నార్మల్ పోలింగ్ స్టేషన్‌లు 888, పోలింగ్ లొకేషన్‌లు 626, క్రిటికల్ పోలింగ్ లోకేషన్లు/51, నార్మల్ పోలింగ్ లొకేషన్‌లు 575 ఉన్నాయన్నారు. ఇప్పటివరకు రూ.1,66,91,450 నగదును సీజ్ చేశామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లోక్‌సభ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిపి అనురాధ సూచించారు. ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేదా డయల్ 100 కాల్ చేయాలని చేసి సూచించారు. మద్యానికి డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని



పెంచాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేశామన్నారు. గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చుని మీకు నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి సతీష్, సీఐ శ్రీనివాస్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూముల పరిశీలన
- ఏఆర్ఓలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస వసతులు కల్పించాలని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్లలోని పోలింగ్ కేంద్రాలను, సంగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను, కంది గీతం యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో పోలింగ్ ముందు రోజు సిబ్బంది ఉండడానికి గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు చల్లని త్రాగునీరు, కరెంటు, టాయిలెట్స్, షేడ్స్, షామియానా, ఫర్నిచర్, కూలర్స్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో నో ఐడీ నో ఎంట్రీ (గుర్తింపు కార్డు లేని వారిని అనుమతించ వద్దని) ఆదేశించారు. అంతకు ముందు సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్ పటాన్చెరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల రుద్రారం (పాత గీతం యూనివర్సిటీ భవనం), ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జహీరాబాద్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ , అందోల్ జేఎన్టీయూ సుల్తాన్పూర్ , నారాయణఖేడ్ గవర్నమెంట్ మోడల్ డిగ్రీ కళాశాల , జుక్కల్ లలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా డిఆర్సి కేంద్రంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్‌లను స్ట్రాంగ్ రూములకు గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. శనివారం మే 11న సాయంత్రం 5 గంటల తర్వాత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తయిన వెంటనే అట్టి పోలింగ్‌కు బ్యాలెట్ బాక్స్ లను, హెూమ్ ఓటింగ్ కు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచి ప్రతిష్ట నిఘా భద్రత మధ్య ఉంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు , మూడు అంచల భద్రత స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఆదివారం ఉదయం ఏడు గంటలలోగా వారికి కేటాయించిన డీఆర్సీ సెంటర్లలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

ఎఆర్వోలు, సెక్టార్ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్

ఎన్నికల సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎఆర్వోలు, సెక్టార్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు ఓటర్ టర్న్ అవుట్ రిపోర్టను పీఆర్వోలు పంపాలన్నారు. పోలింగ్ పూర్తికాగానే పురుషులు మహిళలు ఇతరుల ఓటరు శాతం ఊత టర్నెట్ ఆలస్యం చేయకుండా పంపాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా డీఆర్సీ సెంటర్లలో బియు యూనిట్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. ఓటర్ ఐడి ఇతర గుర్తింపు కార్డుల ద్వారా ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు టెండర్ ఓట్ ఎంతమంది చేశారన్న రిపోర్ట్ పోలింగ్ ముగిసిన వెంటనే పంపాలన్నారు. డిఆర్సీలో ఈవీఎంల ఐడీలు సరి చేసుకోవాలన్నారు పోలింగ్ రోజు మార్క్ పోలింగ్ చేసేటప్పుడు నిబంధనలు పాటించాలన్నారు స్లిప్పులను తొలగించిన తర్వాతే ఏజెంట్ల సమక్షంలో సీలింగ్ చేసి పోలింగ్ మొదలుపెట్టాలన్నారు.

వడదెబ్బ తాకిడికి మహిళ మృతి

నవతెలంగాణ-మర్కుక్



వడదెబ్బ తాకిడికి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ఇప్పలగూడెంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇప్పలగూడెం గ్రామానికి చెందిన కత్తెరపాక లక్ష్మి (50) రోజువారిగా ఉపాధి హామీ పథకంలో కూలి పనులకు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఇటీవల భారీ ఎండలు రావడంతో ఆమె వడదెబ్బకు గురైంది. దీనికి తోడు తమ బంధువులు మృతి చెందితే ములుగు, గొల్లపల్లి గ్రామాలకు రెండు రోజుల క్రితం అంత్యక్రియలకు వెళ్ళింది. దీంతో వడదెబ్బకు గురైన లక్ష్మి శనివారం మధ్యాహ్నం ఇంట్లో మృతి చెందింది. మృతురాలికి కూతురు శ్యామల, కుమారుడు సుధాకరు లున్నారు.

ప్రలోభాల నగదు రూ.1.22 లక్షలు స్వాధీనం

ఎస్సై అపూర్వ రెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఓటర్లకు నగదు పంచేందుకు సిద్ధంగా ఉన్న రూ.1.22 లక్షలను స్వాధీనం చేసుకున్న ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున ఓటర్లకు డబ్బులు పంచి ప్రలోభాలకు గురి చేస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తులు ఎన్నికల బృందానికి సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న అధికారులు కిషన్ రెడ్డితో మాట్లాడగా అనుమానం రావడంతో ఇంట్లో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.1.22 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించి ఎన్నికల నిఘా బృందం అధికారులు పట్టుకుని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ 420 మాటలు నమ్మకండి

- బీజేపీకి ఓటు వేయకండి
- గజ్వేల్‌కు కేసీఆర్ శ్రీరామరక్ష
- గజ్వేల్ రోడ్ షోలో మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేదని అవి 420 మాటలుగా మిగిలిపోయినట్లు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. శనివారం మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా గజ్వేల్ పట్టణంలో భారీ రోడ్ షోను నిర్వహించారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్ వద్ద నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు దుబ్బాక లోనే ఇచ్చిన హామీలే అమలు చేయకపోవడంతో చెల్లని రూపాయిగా మారిన ఆయన మెదక్ పార్లమెంటులో గెలిచి ఏం చేస్తారని ఆయన విమర్శించారు. దుబ్బాకలోనే తుక్కుతుక్కుగా ఓడించారని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయవద్దని, ఇంటింటికి క్యాలెండర్ పంచుతున్నారని క్యాలెండర్ ఏం చేసుకుంటామని ఆయన విమర్శించారు. కావాల్సింది అభివృద్ధి తప్ప క్యాలెండర్ కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ ఇన్చార్జి రాధాకృష్ణశర్మ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పిటిసి మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మండల పార్టీ అధ్యక్షులు మధు, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్



కౌన్సిల్ సభ్యులు పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో రోడ్ షోలో పాల్గొన్నారు.

హెూరెత్తిన రోడ్ షో...

చివరి రోజైన శనివారం మెదక్ పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన రోడ్ షోకు కదిలి వచ్చిన కార్యకర్తలు ప్రజలతో గజ్వేల్ పట్టణం హెూరెత్తింది. గజ్వేల్ నియోజకవర్గంలో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని కార్యకర్తలు ప్రజలు, గజ్వేల్ మండల వివిధ గ్రామాల నుండి కార్యకర్తలను ప్రజలను తరలించారు. స్థానిక వివేకానంద విగ్రహం నుండి సంగాపూర్ కమాన్ వరకు ఎక్కడ చూసినా ప్రజలు, కార్యకర్తలతో గులాబీ మయంగా మారింది.

కార్యకర్తలకు అండగా ఉంటా

చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



ఎల్లవేళలా కార్యకర్తల అండగా ఉంటానని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ గడ్డమ్ శ్రీనివాస్ గుండె ఆప రేషన్ చేసుకున్నారు. వరద రాజు పల్లి కాంగ్రెస్ నాయకులు గొడుగు రమేష్ తండ్రి మృతి చెందగా, విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి ఇరు కుటుంబాలను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందారి లత నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి దుబ్బాక కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



గజ్వేల్ పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కోట మైసమ్మ దేవాలయం నుంచి ప్రజ్ఞాపూర్ మీదుగా గజ్వేల్ పట్టణంలోని అంబెద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం మెదక్ పార్లమెంటు అభ్యర్థి బొడుపట్ల ఈశ్వర్ ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెదక్ ఎంపీ అభ్యర్థి బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ జీవితాల్లో వెలుగులు నింపాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి, బహుజన్ సమాజ్ పార్టీ గెలిపించాలని కోరారు. 75 ఏళ్లలో అగ్రవర్ణ పార్టీలు అనేకం ఉన్నాయని కానీ బహుజనులకు ఉన్న ఏకైక పార్టీ బీఎస్ పి అని తెలిపారు. సెంట్రల్ కో-ఆర్డినేటర్ బాలయ్య మాట్లాడుతూ భారతదేశంలో బహుజనులకు హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని రానున్న రోజుల్లో రద్దు చేయడానికి అన్ని అగ్ర కుల పార్టీలు ఏకమై పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా ఆర్గనైజేషన్ నరేష్, గజ్వేల్ ఇంచార్జి వినోద్ చారి గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు కానుగుల రమనాకర్, ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి జోడుముంతల నవీన్,కోశాధికారి కనకప్రసాద్, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు బక్కోళ్ల కరుణాకర్, మండల కమిటీ నాయకులు గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి.. ఇండియా కూటమిని గెలిపించండి


నవతెలంగాణ-దుబ్బాక



పదేళ్ల పాలనలో దేశ ప్రజానీకాన్ని, కార్మిక వర్గాన్ని, రైతులని మోసగించిన మతోన్మాద బీజేపీని ఓడించి..వామపక్షాలు, లౌకిక శక్తులు బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజును గెలిపించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ కోరారు . ప్రజాస్వామ్య హక్కుల్ని హరిస్తూ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తున్న బీజేపీని చిత్తుగా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం దుబ్బాక పురపాలక కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను, నిర్బంధిస్తుందని, ప్రశ్నించే వారిపై ఉపా లాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నదని మండిపడ్డారు. ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ సీబీఐ, ఈడీ లాంటి చట్టబద్ధ సంస్థలను బీజేపీ తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తున్నదన్నారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కార్మికవ్యతిరేక, కార్పొరేట్, మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని, వామపక్షాలు, లౌకిక శక్తులు బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మిక వర్గానికి, ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, సీఐటీయూ నాయకులు లక్ష్మీనారాయణ, మెర్గు రాజు, మల్లేశం, లక్ష్మినర్సయ్య, రఫీ, చంద్రం, ప్రభాకర్, కనకయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన యువకులు భారీగా బీఆర్ఎస్ పార్టీ నుంచి శనివారం నర్సాపూర్ పట్టణంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ ఎంపీపీ లలిత నాయక్, నాయకులు శ్రీనివాస్ గుప్తా, యాద గౌడ్, సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, రామ గౌడ్, భీమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు విజయానికి ఇంటింట ప్రచారం



నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం మాసాయిపేట మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మండల నాయకులతో కలిసి ఇంటింట ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలలో భాగంగా ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని ఆరవ గ్యారెంటీ రైతు రుణమాఫీ ఆగస్టు 15వ తారీకు లోపల అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపల మహిళలకు ఫ్రీ బస్సు 500కు గ్యాస్ సిలిండర్ గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 2 యూనిట్లు ఫ్రీ కరెంట్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు తదితర హామీలు అమలు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పనిచేస్తున్నారు. మరోసారి నిరూపించుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కో ఆప్షన్ నెంబర మహ్మద్ అలీ, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు వాడ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సొసైటి డైరెక్టర్



నవతెలంగాణ-తొగుట

సంక్షేమ పథకాల చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్ర వారం రాత్రి దుబ్బాక క్యాంపు కార్యాలయంలో కాన్గల్ సోసైటి డైరెక్టర్ పెద్దమాసన్ పల్లి బీఆర్ఎస్ నాయకులు పి. నరాయణ రెడ్డి, ఐలపురం అనిల్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి, ఎంపీటీసి మాష్టి సుమలత కనకయ్య, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయరెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డీ, స్వామి, ఎల్లం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి తెర

ప్రలోభాలకు తెరలేపిన నాయకులు


నవతెలంగాణ-సిద్దిపేట

నెల రోజులపాటు హెూరాహెూరీగా కొనసాగిన లోకసభ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారం సమాప్తం అయింది. రాజకీయ నాయకుల సభలు, సమావేశాలు, ప్రచార వాహనాలు, పార్టీల పాటలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఈసీ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుంది. పోలింగ్ సోమవారం జరగనుండడంతో శనివారం సాయంత్రం ప్రచారం ముగించాల్సి ఉంటుంది. దీంతో మిగిలిన అతికొద్ది సమయాన్ని తమకు అనుకూలంగా చేసుకోవాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. 48 గంటల పాటు మద్యం దుకాణాలను మూసేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. శనివారం సాయంత్రం నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు ఎలాంటి ప్రచారానికి వీలుండదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు అక్కడి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు వెళ్లిపోయారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలనుకుంటే ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. చివరి రోజున వివిధ పార్టీల వారు, స్వతంత్ర అభ్యర్థుల సైతం రోడ్ షో, ర్యాలీలు, ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

ప్రలోభాలకు తెరలేపిన నాయకులు...

ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీలు తమ చివరి ప్రయత్నాలను మొదలుపెట్టాయి. ఇన్ని రోజులు ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, ఇప్పుడు ప్రజలను, మహిళలను, యువతను ఆకట్టుకోవడానికి వారికి అవసరమగు వస్తువులను ఇచ్చి, తమ వైపు తిప్పుకోవడానికి ప్రలోభాలకు తెర లేపుతున్నారు. మహిళలకు కానుకలు, పురుషులకు డబ్బులు, మందు బాటిళ్లు ఇవ్వడానికి నాయకులు సిద్ధమవుతున్నారు. శనివారం రాత్రి , ఆదివారం ఈ రెండు రోజులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఆయా పార్టీలు తమ ప్రయత్నాలను మొదలుపెట్టాయి. అధికారులు వీటిని అరికట్టడంలో ఎంతవరకు విజయం సాధిస్తారో చూడాల్సిందే.

గజ్వేల్ ప్రజలు కాంగ్రెస్ వైపు



గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ఐదు నెలల్లోనే ప్రజల దరికి చేరుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అంది సంతోషంగా ఉన్నారని ప్రత్యక్షల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అంది సంతోషంగా ఉన్నారని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకొస్తామని మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీల మధు గెలుపు ఖాయం అయిందన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు నాయకులు రెండు నెలలుగా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో నుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తమ వైపు ఉన్నారని జూన్ 4న తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడెం సారిక, అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిల్ సభ్యులు నక్క రేగొండ, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, శివారెడ్డి, శ్రీధం, విట్టల్, పర్వూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు తులం బంగారం ఎక్కడ?

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరుణ భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

అధికారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన తులం బంగారం, కళ్యాణ లక్ష్మి, పెన్షన్ పెంచుట ఎక్కడ జరిగిందో కాంగ్రెస్ నాయకులు చెప్పి ఓట్లు అడగాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ప్రచారం చివరి రోజు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలకు తులం బంగారం పై అవగాహన కల్పించారు. తులం బంగారం వచ్చిందా వస్తే కాంగ్రెస్ వేయండి లేకపోతే కేసీఆర్‌కు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రూ. 2000 పెన్షనూ రూ.4000 చేస్తారని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు పెంచలేకపోయారన్నారు. ప్రజలు అర్థం చేసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి వేశారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మున్సిపల్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు మళ్లించారని అన్నారు. ఈ అంశాన్ని ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ జన్ ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోసం చేశారని అంబానీ, ఆదానీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ ఉన్నారని అన్నారు. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలిస్తామని ఉన్న కొలువులనే పీకేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు ఆర్కే శ్రీనివాస్, కళ్యాణ్కర్ శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, మంజులా రెడ్డి, శ్రీలత, సుజాత, ఫర్జీనా తదితరులు పాల్గొన్నారు.

అబద్దాలకు అధ్యక్షుడు ప్రధాని నరేంద్ర మోడీ

నాచారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ యాదగిరి

నవతెలంగాణ-గజ్వేల్

తప్పుడు ఆరోపణలతో పబ్బం గడుపుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ అబద్ధాల అధ్యక్షుడిగా పేరు తెచ్చుకుంటున్నట్లు బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యదర్శి నాచారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తేనే ఈ ప్రాంత ప్రజలకు సంపూర్ణ న్యాయం దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి ఆమిత్ షా రాష్ట్రానికి చేసిన మేలు చెప్పకుండా తమ పార్టీ అధినేత కెసిఆర్ పై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్రం నుండి నయా పైసా కేటాయించని మోడీ ఇప్పుడు బీఆర్ఎస్ పై అవినీతి ఆరోపణలు చేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. అలాగే గ్యారెంటీల పేరిట సీఎం రేవంత్ రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపుతూ పేద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.20

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

నవతెలంగాణ-గజ్వేల్

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని శనివారం గజ్వేల్‌లో విలేకరుల సమావేశంలో దళిత బహుజన జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ పార్టీ అయినా పాలకవర్గాన్నైనా, పరిపాలనైనా మారాల్సింది మనం వేసే ఒక ఓటు వల్లనే సాధ్యమవుతుందన్నారు. నోటుకు ఓటు మనకే చేటు ఇవ్వకండి దానికి చోటు అని అన్నాడు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ- నిజాంపేట



మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ముందర పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు పార్లమెంటు ఎన్నికల సందర్భంలో నిత్యం వచ్చి పోయే వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లినచో డబ్బులు స్వాధీనం చేసుకోబడతాయని పోలీసులు తెలిపారు. ఎక్కువ డబ్బులు తీసుకెళ్లినట్లయితే తగిన ఆధారాలు చూపాలని అన్నారు దొంగల ధర్మారం గ్రామానికి చెందిన దొమ్మాట నరసింహులు వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది.

కాంగ్రెస్ బీజేపీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి అంగడి బజార్ వరకు దుకాణాల సముదాయం ప్రజలను బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. బిజెపి ప్రభుత్వం దేవుని పేరు చెబుతూ ఓట్లను అడుగుతున్నారన్నారు. బారాస ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ఆదుకుందన్నారు. రైతు బంధు రైతు బీమా ఉచిత కరెంటు కల్యాణ లక్ష్మి సబండ వర్గాలకు ఆదుకోవడం జరిగిందన్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను చూసి బి ఆర్ఎస్ బలపరిచిన ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. అశోక్ రెడ్డి, పడిగే నరసింహులు. సాకారం శ్రీను. అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. .

మామ అల్లుళ్లకు మైండ్ బ్లాక్ అయింది


గాడిద గుడ్డు పెడతదా రేవంత్ రెడ్డి
బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు

నవతెలంగాణ-గజ్వేల్



వేసవి ఎండలకు మామ కేసీఆర్, అల్లుడు హరీష్ రావుకు మెదడు బ్లాక్ అయిందని బీజేపీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామ అల్లుళ్ల తలతిక్కగా మాట్లాడుతున్నారన్నారు. జూన్ 4న మీరు నాలుగు స్థానాలు గెలిస్తే ఎక్కువ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బస్మాసుర హస్తమని గాడిద ఎక్కడైనా గుడ్డు పెడతదా అని ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీని మల్లన్న సాగర్‌లో బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ పదవి ప్రతాపరెడ్డికి ఇవ్వకుండా వెన్నెముక లేని యాదవ రెడ్డికి ఇవ్వడమే వెనుక ఏముందన్నారు. న్యాయవాదులు భార్యాభర్తల పంచాయతీ చెప్పకపోతే పోలీసులు చెప్తారా హరీష్ రావు మెదడు కరాబ్ అయిందన్నారు. కేసీఆర్ ఎప్పుడైనా గజ్వేల్‌కు వచ్చిండా పచ్చగున్న కాడ తినడు వెచ్చగా ఉన్న దగ్గర నిద్రపోతున్నారని విమర్శించారు. ఆరు నెలలుగా హరీష్ రావు ఫోను ఎత్తని వెంకట్రాం రెడ్డి రెండు సూట్ కేసులు ఇస్తే టికెట్ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, ఎల్లురామిరెడ్డి, నంద గౌడ్, పీర్ల శ్రీనివాస్, మనోహర్ యాదవ్, బండారు మహేష్, సురేష్ అశోక్, రాములు, రాంప్రసాద్, గురువారెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకట్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, టేకులపల్లి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గన్న బాగున్నావే..



ఆప్యాయతంగా పార్టీ నేతను పలకరించిన హరీశ్ రావు

నవతెలంగాణ- గజ్వేల్


గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ శనివారం రోడ్ షోలో మాజీ మంత్రి హరీష్ రావుకు ఎదురు కావడంతో ఏమి దుర్గన్న బాగున్నవా అని పలకరింపు అక్కడ చుట్టుపక్కల ఉన్న అందరూ అవాక్కు పోయారు. ఆరోగ్యం ఎలా ఉంది. నాన్న బాగున్నారా, మన పార్టీ పరిస్థితి ఏమిటి అనే విషయాలను దుర్గాప్రసాద్ నుండి హరీశ్ రావు ఆరా తీశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పార్టీకి మంచి మెజార్టీ వస్తుందని దుర్గాప్రసాద్ చెప్పుకోచ్చారు. ప్రజలు పార్టీపై ప్రేమ ఉందని మన వైపే ఉన్నారని చెప్పారు.

అల్ ఇండియా సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు విజయ్ కుమార్ ఎంపిక

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మల్లన్న సాగర్ కాలనీకి చెందిన విజయ్ కుమార్ అల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పిటి గోవర్ధన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 9 10వ తేదీలలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ స్థాయి సాఫ్ట్ బాల్ సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. మే 13 నుంచి 18 వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో జరిగే అల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. విజయ్ కుమార్ ప్రస్తుతం వినాయక కాలేజ్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్, కొండపాకలో బి పెడ్ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు ఆయన చెప్పారు.

వినోద్ అన్నను గెలిపిద్దాం..



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కారు గుర్తుకు ఓటేసి వినోద్ అన్నను గెలిపించాలని శనివారం హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డులో కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎంపీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బురుగు రజిత సావుల సుభద్ర, సుద్దాల జమున, మొగిలిపాక స్వప్న కవిత, పచ్చిమట్ల సత్తవ్వ సంతోష, ఎల్లవ్వ, భవాని, సజన, రాజవ్వ, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

సబ్బుబిళ్ళ మీద ఓటు వేసే చిత్రం..

నవతెలంగాణ -గజ్వేల్



ఓటే వజ్రాయుధం ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుతూ సబ్బుబిళ్ళ మీద ఓటు చిత్రాన్ని చిత్రించి ఓటు సందేశాన్ని గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఓటు సామాన్యుని చేతిలో ఆయుధం. ఓటు వేసి ప్రతి ఒక్కరు సత్తా చాటాలన్నారు. నీతిగా, నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఓటుకు అమ్ముడు పోవొద్దన్నారు. రాజకీయ తలరాతను మార్చే హక్కు ఓటుకుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు అందరూ ఉపయోగించు కోవాలన్నారు.

పెద్దమ్మ గుడిలో కుంకుమార్చన

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. కుంకుమార్చన దాత తాడేం తిరుపతితో పాటు జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజా బాబు, రెడ్డి రాకేష్, జాలపోచయ్య ,జిపి స్వామి, సిద్ధిరాం రెడ్డి, గేరిగంటి బాబు, శెనగపల్లి తిరుపతి, శంకర్ గౌడ్, కమలాకర్ ,నవత్ రాజు, ఆముద రాజు, బండారి ప్రశాంత్, మేకల రమేష్, బజార్ రాములు, తదితరులు పాల్గొన్నారు

రఘునందన్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-దుబ్బాక

ప్రశ్నించే గొంతుక రఘునందన్ ను గెలిపించాలని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు సతీమణి మంజుల దేవి కోరారు. 22 ఏళ్లుగా ప్రజాసేవలోనే తరిస్తున్న రఘునందన్ రావును ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, నాయకులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

చిన్న నిజాంపేటలో బీజేపీ ప్రచారం

నవతెలంగాణ- దుబ్బాక

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిన్ననిజాంపేటలో బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుకు మద్దతుగా శనివారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించి ఓట్లను అభ్యర్థించారు. బీజేపీ నాయకులు బిక్షపతి, మహేష్, శివరాజం, పలువురు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

నవతెలంగాణ - చేగుంట

చేగుంట మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారు. శనివారం చేగుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఐత పరంజ్యోతి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారిని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. వివిధ పార్టీల నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ రజనాకు ప్రవీణ్ కుమార్, ఎస్సీ అధ్యక్షుడు స్టాలిన్, నాయకులు వెంకట్ రెడ్డి, సాబే ర్, జూకంటి రాజ గౌడు, పూర్ర ఆగం, మహమ్మద్ అలీ, శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు కురుమ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - నిజాంపేట : మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ అమలుపరిచిన పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తుందన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెప్పడం జరిగిందన్నారు. అందుకే ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు. కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, కల్వకుంట మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన శంకాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీల తో వారి పని స్థలం వద్ద కలిసి ప్రచారం నిర్వహించారు. నార్సింగి జెడ్పీటీసీ బాణా పురం కృష్ణా రెడ్డి మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు లు సంకాపూర్ గ్రామ నాయకులతో పాటు ప్రచారం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్ధా గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ అనిల్, రాయిలాపురం శ్రీనివాస్, దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రైతు సంక్షేమం

కూచారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మనోహరాబాద్



బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు నిరుపేదలకు న్యాయం జరిగిందని తిరిగి ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు డి. నరేష్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, పార్టీ ఉద్యమ నాయకులు మాలోతు మంగ్యానాయక్‌లో పేర్కొన్నారు. శనివారం ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండడంతో నాయకులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగను పంచుతూ ప్రచారం చేశారు. అలాగే మండలంలోని లింగారెడ్డిపేట గ్రామంలో నాయకులు శివ్వగోని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళతో గ్రామంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భారీగా గ్రామం ప్రజలు మహిళలు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా గ్రామంలో గులాబిమయంగా మారిపోయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సమాన న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటేసి గెలిపించాలని వారు కోరారు. కూచారంలో నాయకులు నాయిని ఉదయ్‌రంజన్‌గౌడ్, లింగారెడ్డిపేటలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సిద్దిపేట

33వ వార్డులో గడపగడపకి వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించినట్లు కౌన్సిలర్ అబ్దుల్ మొయిజ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపురిత వాగ్దానాలను వార్డు ప్రజలకు తెలుపుతూ, కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ బీసీ సెల్ కోఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్, నాయకులు గోరేమియా, పాషా, లాలు, చరణ్ సాయి, ఆరిఫ్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూర్

మండలకేంద్రమైన నంగునూరులో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వుల్లి. మల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా డమ్మీ బ్యాలెట్‌తో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మొదటి బ్యాలెట్‌లో 4వ నెంబర్ పై కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఇంచార్జి దువ్వల మల్లయ్య, నాయకులు కోల మహేందర్ గౌడ్, రహీం పాషా, కొండిల్ల రాజు, దేవులపల్లి కనకయ్య, పాపిగారి నరేశ్, దేవులపల్లి బాల్ రాజు,సనాదుల బాల పోచయ్య, బడె రాజయ్య, దాసరి రమేశ్, హరిబాబు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ లు, సోసైటీ చైర్మన్‌లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంపూర్ దయాకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణలోని ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి హామీలు అమలు చేయడంలో విఫలం చెందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, మహిపాల్, అక్కల దుబ్బరాజు, పెంటయ్య స్వామి, సక్రియ , లింబీయ, శ్రీను, సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని 13,15,6 వ వార్డుల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కత్తి కార్తీక్ గౌడ్ శనివారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. మెదక్ ఎంపీగా వెంకట్రామారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్లు ఆస సులోచన స్వామి, పల్లె మీనా రామస్వామి గౌడ్, మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక : అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేటలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీలతో కలిసి పని చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల కృష్ణ, మాజీ సర్పంచ్ పుట్లగారి శంకరయ్య,ఉపసర్పంచ్ రవి చారి,మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ కుమ్మరి బాగులు,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు యాదగిరి, గొల్లపల్లి శ్రీనివాస్, ఎక్కిల బాలరాజు, చిట్టబోయిన రాజు, కాకి కొండలు, ఏలూరి బాలరాజు, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక : బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 17వ వార్డులో కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలనుండి విశేష స్పందన వస్తుందని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలోనే ఈ ప్రాంతం అభివద్ధి చెందిందని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు తెలుపుతున్నారని అన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో చివరి రోజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గజ్వేల్లో జరిగిన అభివృద్ధి చూస్తే ముప్పై ఏళ్లు ముందుకు వెళ్లిందని అభివద్ధి చూడటానికి రెండు కళ్ళు సరిపోవు అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అని అన్నారు. ఈ ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, నాయకులు నర్సింగారావు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు విరాసత్ అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మైనార్టీలకు షాదీ ఖానా, కాంప్లెక్స్ నిర్మాణం చేసి ఉపాధి కల్పించిన ఘనత కెసిఆర్, హరీష్ రావుకే దక్కిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పెద్ద శంకరంపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుర విధుల గుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సురేష్ షెట్కార్‌ను ఎంపీగా గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు సురేందర్ రెడ్డి దానంపల్లి నారా గౌడ్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ గౌడ్ గంగారెడ్డి వేణుగోపాల్ గౌడ్ సుభాష్ గౌడ్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ నాయకులు పంజాల రాజు గౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా బీసీ నేత నీలం మధు పోటీలో ఉన్నారని గుర్తు చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో నీలం మధు ముదిరాజును గెలిపించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని హామీలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి శమిస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు ఫ్రీ లాంటి పథకాలను ప్రభుత్వం ఏర్పడ్డ తక్కువ రోజుల్లోనే అమలు చేశారన్నారు. అభివద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోనాయకులు మామిడి కష్ణ, లీవెన్ రెడ్డి, సబ్బని నరేష్, గాజుల శ్రీనివాస్ ,షాహిద్, అమీర్, నవీన్, అరవింద్, రత్నం పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 20 వార్డులో నీలం మధు గెలుపు కొరకు డిసిసి జనరేటర్ సెక్రెటరీ ఎండి షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం శనివారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు వేయమని ప్రచారం చేసినట్లు తెలిపారు. ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశురాములు, శేఖర్, హబీబ్, కలీం, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాముల గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతుందని ఆరో వార్డులో భారీ మెజార్టీ తీసుకొస్తామని అదేవిధంగా మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రాబోతుందని చేరికలు కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని బిజెపి పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరని వారు అన్నారు. బిజెపికి ఓటు వేయవద్దని ఇంటింటికి తిరిగి చెప్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఉందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మధును గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింలు ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల ప్రజల అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీ వారి రాజకీయ లబ్ధి కోసమే పని చేస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో మాట ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలు ఇప్పటికే నెరవేర్చిందన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు.